ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 08, ఏప్రిల్ 2026 | 16 పేజీలు



# ఇరిగేషన్ ఇంజనీరే.. సీతాయగూడెం కాంట్రాక్టర్?

అలుగు నిర్మాణంలో అంతా బూడిదే

జలగంసాగర్ పునరుద్ధరణ అవినీతిమయం

నీటిపారుదల విభాగాన్ని ప్రాసిక్యూట్ చేయాలి

రూ.10కోట్లకు పైగా అధిక అంచనాలు

వర్కార్డర్ రాగానే కాంగ్రెస్ నాయకులకు లక్షల గుడ్‌విల్

పని జరుగకముందే ఇంత డబ్బు ఎలా మిగిలిందో తెలియాలి

వాస్తవ ధరలతో పోల్చేందుకు ఉన్నత విచారణ జరపాలి

జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించాలి

త్వరలో ఇక్కడికి ప్రత్యేక కమిటీ

అశ్వారావుపేట పేదలకి పట్టాలివ్వలేని చేతగాని సర్కార్

ప్రభాతవార్త తో మాజీ మంత్రి జలగం ప్రసాదరావు

**అశ్వారావుపేట/ప్రభాతవార్త :** తన తండ్రి దివంగత ముఖ్యమంత్రి వెంగళరావు ఆరోజుల్లో ప్రత్యేక శ్రద్ధతో నిర్మించిన వెంగళరావుసాగర్ ప్రస్తుత పునరుద్ధరణ అవినీతితో భ్రష్ఠుపట్టిందని మాజీ మంత్రి జలగం ప్రసాదరావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూ లో అనేక పాలనాపర లోసుగులు, అక్రమాలు, యంత్రాంగ నిర్లిప్తత వంటి అంశాలపై చాలా ఏళ్ల తర్వాత తన గళమిప్పారు. ఇందులో ప్రధానంగా చండ్రుగొండ మండలం సీతాయగూడెం జలగంవెంగళరావు ప్రాజెక్ట్ కు ఇరిగేషన్ చేపడుతున్న పునరుద్ధరణ పనుల్లోని నాణ్యతపట్ల అసహనం వ్యక్తం చేశారు.

## ఓ ఉన్నతాధికారి ప్రత్యక్ష పెట్టుబడులు



సిమెంటు కంపెనీలోనే 30 శాతం బూడిదని అనుమతివ్వడం,ఆ తర్వాత ప్రాజెక్ట్‌కి ప్రాణప్రదమైన "అలుగు" నిర్మాణానికొచ్చేసరికి.,తత్తిమాదంతా "యాష్" మిక్స్ చేసి పారేస్తుంటే.,ఇక ఇందులో సిమెంట్ నాణ్యత ఎక్కడినుంచి వస్తుందని ఇంజనీర్లను జలగం నిలదీశారు. ఈ నిర్మాణ భాగం యావత్తూ కేవలం బూడిద తోనే సాగుతున్నదని.,సైట్‌లో సంబంధిత ఇంజనీర్ల కనీస పర్యవేక్షణ లేక

2వ పేజీలో...

పాలకవర్గం కళ్ల ముందే అమ్మకం!

పేదల ఇల్లు.. నేతల బిజినెస్‌గా మారిందా?

లక్షకు పైగా డీల్..

గ్రామపంచాయతీ సభ్యుడే కొనుగోలుదారుడా?

ఎమ్మెల్యే దత్తత గ్రామంలో షాకింగ్ ఘటన!

ఇందిరమ్మ ఇండ్లు అమ్మకానికి.. అధికారులు మోనం ఎందుకు?

కార్యదర్శి సాక్షిగా వ్యవహారం?

గ్రామంలో హాట్ టాపిక్!

పేదల హక్కులు అమ్మకానికి పెట్టిన దొంగలు ఎవరు?

ఇంటి దొంగను పట్టుకోలేని వ్యవస్థ.. బయటపడిన అవినీతి!

రెండో విడతకు ముందు భారీ కుంభకోణానికి సంకేతాలు!

అభివృద్ధి గ్రామంలో అవినీతి ముసుగు.. బహిర్గతమైన నిజాలు!



2వ పేజీలో...

# అంగట్లో.. ఇందిరమ్మ ఇల్లు

**చంద్రుగొండ, ప్రభాతవార్త**

పేదలకు ప్రభుత్వం కల్పించిన గృహ హక్కులు.. ఇప్పుడు అంగట్లో అమ్ముడవుతున్నాయా? ఇదే ప్రశ్న ఇప్పుడు మండల ప్రజలను కలవరపెడుతోంది. ఎమ్మెల్యే దత్తత గ్రామమైన తిప్పనపల్లి గ్రామపంచాయతీలో చోటుచేసుకున్న తాజా ఘటన ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోంది.ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దత్తత తీసుకొని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లిన ఈ గ్రామంలోనే ఇందిరమ్మ ఇల్లు అమ్మకం జరగడం సంచలనం రేపుతోంది. కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్లు,






2వ పేజీలో...

# ప్రతి ఒక్కరి ఆరోగ్యం సమాజ అభివృద్ధికి పునాది

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

శారీరక దృఢత్వంతో మానసిక ఆరోగ్యం మెరుగు

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం వైద్య విభాగం,ఏప్రిల్7(ప్రభాతవార్త)

ఆరోగ్యం సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పునాది కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల

## ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వాహనాల చోరీ

పనిచేయని సీసీ కెమెరాలు



8వ పేజీలో...

# ఇరిగేషన్ ఇంజనీరే సీతాయగూడెం కాంట్రాక్టర్ !?

మొదటి పేజీ తరువాయి..

పోవడం క్షమించరానిదని., కాంట్రాక్టర్లే వీళ్ళని బెదిరించి తమ చెప్పుచేతుల్లో పెట్టుకుని.,వాళ్ళ ఇష్టారాజ్యంగా ఈ ప్రజాహిత పనిని తూతూమంత్రంగా పూర్తిచేసి 40శాతానికి పైగా జేబుల్లో వేసుకోవాలని చూస్తున్నట్లు స్థానిక రైతులనుంచే ఆరోపణలు వస్తున్నాయని ప్రసాదరావు వివరించారు. ఇన్నికోట్ల నిధులు గిరిజన సంక్షేమం కోసం..వారి పంటల సాగునీటి కోసం ప్రభుత్వం కేటాయిస్తే ఇంజనీర్లు కాంట్రాక్టర్లు కలిసి దోచుకునేందుకు నానా తంటాలు పడుతున్నారని ఎద్దేవా చేశారు. గడచిన వారం రోజులకు పైగా ఇప్పటిదాకా పూర్తయిన అలుగు నిర్మాణం మీద పత్రికల్లో అనేక వార్తలొస్తుంటే ఈ తెలంగాణాలోని ఒక్క ఇరిగేషన్ ఇంజనీర్ కూడా నోరుమెదపట్లేదని, నాణ్యతపై వెల్లువెత్తుతున్న అవినీతి లో వాస్తవాలేంటో బహిరంగ పరచే ధైర్యం వీళ్ళకి లేకుండా పోయిందంటే..,ఆ మౌనం అంగీకారమనే అనుకోవాల్సి ఉంటుందన్నారు. పనులు మొదలు కాకుండానే నియోజకవర్గంలోని పలువురికి నజరానాలు ఏ ఖాతానుంచి చెల్లించబడ్డాయో., దీని కేటాయింపులో జరిగిన బేరసారాలేమిటో బయటకు రావాలని.,జిల్లా కలెక్టరయినా స్పందించి నాణ్యతా ప్రమాణాలు నిలబడేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**ఇరిగేషన్ ఇంజనీరే సీతాయగూడెం కాంట్రాక్టర్**

భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు చెందిన ఓ సీనియర్ ఇరిగేషన్ ఇంజనీరే జలగంసాగర్ పునరుద్ధరణ పనుల తెరవెనుక ప్రధాన కాంట్రాక్టరనే ఆరోపణలున్నాయని ప్రసాదరావు దుయ్యబట్టారు. ప్రస్తుతం ఆయన ఎక్కడైతేనే రూ.70కోట్ల కాంట్రాక్ట్ వర్కులు చేస్తున్నట్లు తెలుస్తున్నదని., దాంట్లో భాగంగానే ఈ వెంగళరావు ప్రాజెక్ట్ అంశంలోనూ ఆయన ప్రత్యక్ష పెట్టుబడులున్నాయనే ప్రచారం జరుగుతున్నదన్నారు. ఏసిబి వారు తక్షణం సదరు ఉన్నతాధికారి, ఆయనతోబాటు సమీప బంధువుల బ్యాంకు లావాదేవీలను పరిశీలించాలని సూచించారు. దీనికి సంబంధించిన సమగ్ర సమాచారం త్వరలోనే తమకు అదే నీటిపారుదల విభాగం నుంచి అందనున్నదని, అప్పుడు నేరుగా పేర్లతో సహా ఆధారాలు బయటపెడతామని జలగం ప్రసాదరావు ప్రకటించారు.

**పేదలకు పట్టాలు ఇంకెప్పుడు ఎంఎల్ఏ గారూ**

అశ్వారావుపేట మండలంలో అటవీ రెవెన్యూ విభాగాల మధ్యన సరిహద్దు వివాదాలతో రగులుతున్న వ్యవహారాలను ఎప్పుడు పరిష్కరిస్తారు., మరెప్పుడు పేదలకు పట్టాలిస్తారు.., అంటూ స్థానిక ఎంఎల్ఏ, ఎంపి, తదితర ప్రజాప్రతినిధులను ఆయన నిగ్గదీశారు. 40వేల ఎకరాలకు సంబంధించిన సంక్షోభం గడచిన 14 ఏళ్ళుగా గిరిజన పేదలను అతలాకుతలం చేస్తున్నా., ఎన్నికల్లో హామీలిచ్చి ఓట్లు వేయించుకుని ఓడ దాటాకా, ఆ పరిష్కారానికి చిత్తశుద్ధి లేకపోతే ఎలా అని హితవు పలికారు. పేదలను ఇలా నలిపేయడం ఎంతవరకూ వీళ్ళకి న్యాయమో ఆలోచించుకోవాలన్నారు. అశ్వారావుపేట పట్టణానికి ఆనుకుని ఉన్న సర్వే నెంబర్ :911లో ఈరెండు శాఖల అంతర్యుద్ధానికి పేదకుటుంబాలు ఆహుతి అయిపోతున్నాయని..మొన్నటి ఎన్నికల్లో తక్షణ పరిష్కారమంటూ నానా హంగులూ చేసిన నాయకులు ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారన్నారు. భూములు రెవెన్యూవా లేక అటవీ శాఖవా కూడా తేల్చలేని ఈ మంత్రిత్వశాఖలెందుకని జలగం నొచ్చుకున్నారు. సమస్య పరిష్కారం అసలు మీవల్ల అవుతుందో లేదో అతి త్వరలో నిజాయితీగా ప్రకటించాలని, ఇలా మభ్యపెట్టడం వల్ల పేదకుటుంబాల ఉసురు పోసుకోవాల్సి ఉంటుందనే సత్యాన్ని అంతా గ్రహించాలన్నారు. త్వరలో ఈసమస్యపై గిరిజన ఉద్యమాలకు బాటలు పడతాయేమో పాలకులు ఒక్కసారి ఆలోచించాలన్నారు. అదే జరిగితే ఈ పార్టీల మనుగడ ప్రశ్నార్థకమవుతుందన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు అంగట్లో..

మొదటి పేజీ తరువాయి..

ప్రభుత్వ భవనాలు నిర్మించబడిన ఈ గ్రామంలో పేదల కోసం మంజూరైన ఇళ్లు ఇప్పుడు వ్యాపార వస్తువులుగా మారడం విమర్శలకు దారితీస్తోంది. అమ్మకం ఎలా జరిగిందంటే..మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో ఒక లబ్ధిదారుడు, బయట వ్యక్తులకు అమ్మితే బయటపడుతుందని గ్రహించి, స్థానిక పాలకవర్గ సూచనల మేరకు అదే గ్రామపంచాయతీకి చెందిన ఒక సభ్యుడికి లక్షకు పైగా అమ్మినట్లు విశ్వసనీయ సమాచారం వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారం పంచాయతీ కార్యాలయం సమీపంలోనే జరిగినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. అధికారులు ఎక్కడ?ఇంటి బేస్‌మెంట్ నుంచి స్లాబ్ దశ వరకు బిల్లులు చెల్లించబడినప్పటికీ, ఇలాంటి అక్రమాలపై సంబంధిత అధికారులు స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు గురవుతోంది. గ్రామంలో ఈ విషయం బహిరంగ చర్చకు దారితీస్తున్నా.. అధికారుల నిర్లక్ష్యం ప్రశ్నార్థకంగా మారింది. గ్రామస్తుల ఆవేదప్రభుత్వం ఎంతో కష్టపడి పేదలకు ఇళ్లు ఇస్తుంటే.. కొందరు వాటిని అమ్ముకోవడం దురదృష్టకరం" అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి గ్రామంగా గుర్తింపు పొందిన ప్రాంతంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది.మరిన్ని అమ్మకాలకు సూచనలుఇదే గ్రామపంచాయతీలో మరికొన్ని ఇళ్లు కూడా అమ్మకానికి సిద్ధంగా ఉన్నట్లు ఆరోపణలు రావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. రెండో విడత ఇళ్ల మంజూరు ముందు ఈ అక్రమాలు పెరగవచ్చని స్థానికులు భయపడుతున్నారు. కార్యదర్శి వివరణ ఈ ఘటనపై గ్రామ కార్యదర్శి స్పందిస్తూ..˘ఆరోపణలు మా దృష్టికి వచ్చాయి. పై అధికారులకు సమాచారం ఇచ్చాం" అని తెలిపారు. అయితే, చర్యలు ఎప్పుడు తీసుకుంటారన్నది మాత్రం స్పష్టంగా లేదు.పేదల కోసం ఉద్దేశించిన సంక్షేమ పథకాలు స్థానిక స్థాయిలో వక్రీకృతం అవుతున్నాయా? పాలకవర్గం ప్రమేయం ఉన్నట్లు వస్తున్న ఆరోపణలు వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయి అధికారులు సమయానికి స్పందించకపోతే.. ఇలాంటి అక్రమాలు విస్తరించే ప్రమాదం ఉంది ఇందిరమ్మ ఇళ్ల అమ్మకాలపై వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే పేదల కోసం తీసుకొచ్చిన పథకాలు.. కొందరి చేతుల్లో వ్యాపారాలుగా మారిపోవడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ప్రతి ఒక్కరి ఆరోగ్యం సమాజ అభివృద్ధికి పునాది

మొదటి పేజీ తరువాయి..

అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏ వ్యక్తికైనా అతిపెద్ద సంపద ఆరోగ్యమని, ఆరోగ్యం లేకుండా కోట్ల సంపద ఉన్నా ఉపయోగం లేదని తెలిపారు. వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది మానవాళి బాధలను తగ్గించే గొప్ప సేవలో ఉన్నారని, సమాజంలో వారికి విశేష గౌరవం ఉందని అన్నారు. టెక్నాలజీ పెరుగుతున్నప్పటికీ, వైద్య రంగంలో అభివృద్ధి శాస్త్రీయ పురోగతికి ప్రధాన ప్రమాణమని తెలిపారు. శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, సామాజిక ఆరోగ్యం ఇవన్నీ సమానంగా ముఖ్యమని తెలిపారు. ప్రస్తుతం ఒంటరితనం పెద్ద సమస్యగా మారిందని, సామాజిక సంబంధాలు పెంపొందించు కోవడం ద్వారా దీనిని తగ్గించవచ్చని సూచించారు.నిత్యం నడక, వ్యాయామం, ప్రకృతిలో సమయం గడపడం చాలా అవసరమని, శారీరక దృఢత్వం పెరిగితే మానసిక ఆరోగ్యం కూడా మెరుగవుతుందని తెలిపారు. డిప్రెషన్, ఆత్మహత్య ఆలోచనలను తగ్గించడానికి శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడం కీలకమని, ఇతరులపై ఆధారపడకుండా స్వయంగా పనులు చేసుకోవడం ద్వారా శారీరక చురుకుదనం పెంపొందించుకోవాలని సూచించారు.కుటుంబాన్ని సక్రమంగా చూసుకోవాలంటే మనం ఆరోగ్యంగా ఉండాలని, రోజుకు కనీసం అరగంట నుండి గంట వరకు వ్యాయామం చేయాలని సూచించారు. ప్రతి రోజూ శ్వాస వ్యాయామాలు, ధ్యానం చేయడం ద్వారా మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవచ్చని తెలిపారు.ఫోన్ వినియోగం ప్రస్తుతం చిన్న పిల్లల నుండి పెద్దల వరకు ఒక పెద్ద సమస్యగా మారిందని, మనుషులు ఫోన్లకు బానిసలుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అవసరమైనప్పుడు మాత్రమే ఫోన్ వినియోగించాలని, స్క్రీన్ టైమ్ తగ్గించుకోవాలని సూచించారు. అనవసర ఒత్తిడిని తగ్గించేందుకు అన్ని యాప్‌ల నోటిఫికేషన్లు ఆఫ్ చేసుకోవాలని, ముఖ్యమైన పనుల కోసం అవసరమైన సమాచారాన్ని స్వయంగా పొందవచ్చని తెలిపారు.నాణ్యమైన ఆహారాన్ని పరిమిత మోతాదులో తీసుకోవాలని, క్రమం తప్పకుండా ఉపవాసం ఉండడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలిపారు. మంచి ఆరోగ్యం ఉన్నప్పుడే మంచి సమాజం సాధ్యమవుతుందని అన్నారు. ఈ ఏడాది చివరి నాటికి మాతృ మరణాలు (ఎం ఎం ఆర్ ), శిశు మరణాలు (ఐ ఎం ఆర్ )ను సున్నాకి చేరేలా కృషి చేయాలని వైద్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. హై రిస్క్ కేసులను ముందుగానే గుర్తించి, క్రమం తప్పకుండా ఫాలో అప్ చేస్తూ సమన్వయంతో పనిచేస్తే లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు.అదే విధంగా టిబి నిర్మూలనతో పాటు ఇతర ఆరోగ్య కార్యక్రమాల్లో కూడా ఖమ్మం జిల్లాను ముందంజలో ఉంచాలని సూచించారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం విశిష్ట సేవలు అందించిన డాక్టర్లను, ఆర్.ఎం.ఓ, జిఎ ఎసి సిబ్బంది, నర్సింగ్ అధికారులు, ఎంపీహెచ్ చ్ఎస్ (ఎఫ్)ఎంపిహెచ్ఈఓ, ఆశా కార్యకర్తలు, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులకు ప్రశంసా పత్రాలు (సర్టిఫికెట్లు) ప్రదానం చేశారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, అదనపు డిఎంహెచ్ఓ డా. చందూ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. వేణుమాధవ్, వైద్య అధికారులు, సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం నెలవారి తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త



ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాంను నెలవారి తనిఖీ చేశారు. గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ తనిఖీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గోదాం సీల్‌ను పరిశీలించడంతో పాటు, సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. అగ్నిప్రమాదాలు నివారించేందుకు ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు మరియు ఇతర అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి సూచనలు జారీ చేశారు.అదేవిధంగా, గోదాం వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు, నిర్వహణ రిజిస్టర్లను కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం సహించబోమని సెక్యూరిటీ సిబ్బందిని హెచ్చరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో కీలకమైన ఈవీఎంల భద్రత విషయంలో పూర్తి పారదర్శకత పాటిస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే తనిఖీలు నిర్వహించడం ద్వారా విశ్వసనీయతను పెంపొందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎండి సలీం, డిప్యూటీ తహసీల్దార్ నితీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సరిహద్దుల్లో భారీగా గుడుంబా పట్టివేత

## ఇద్దరిపై కేసు నమోదు...

**మహదేవపూర్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** మహదేవపూర్ మండల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న నిషేధిత గుడుంబాను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఎస్ఐ తన సిబ్బందితో కలిసి మేడిగడ్డ బ్యారేజీ సమీపంలోని ఎల్ అండ్ టీ రోడ్డు, అంబటిపల్లి వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఈ ఘటన వెలుగుచూసిందని తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా, అంకిత పోస్ట్ పరిధిలోని నడికూడ గ్రామానికి చెందిన సప్పిడి అశోక్, మాడెం పర్వతాలు అనే ఇద్దరు వ్యక్తులు హీరో హోండా ప్యాషన్ ప్రో బైక్‌పై మహారాష్ట్ర వైపు నుండి అనుమానాస్పదంగా వస్తూ కనిపించారు. వారి వద్ద ఉన్న ప్లాస్టిక్ కవర్‌పై అనుమానం వచ్చిన ఎస్ఐ, వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సుమారు 20 లీటర్ల నిషేధిత గుడుంబా లభ్యమైంది. దీంతో పోలీసులు వెంటనే గుడుంబాను, రవాణాకు ఉపయోగించిన బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులిద్దరిని అదుపులోకి తీసుకుని మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై తదుపరి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు. అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# హత్యాయత్నం కేసులో నిందితునికి జైలు శిక్ష, జరిమాన...

గణపురం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

గణపురం మండలం చెల్పూరు గ్రామంలో జరిగిన హత్యాయత్నం కేసులో నిందితునికి భూపాలపల్లి అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి నాగరాజు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,500/ జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. చెల్పూరు గ్రామానికి చెందిన బమ్మ బిక్షపతి (50 సంవత్సరాలు), బజ్జీల దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. తేదీ 07.01.2022న అదే గ్రామానికి చెందిన తాళ్ల పెళ్లి రాజు మద్యం సేవించి అక్కడికి వచ్చి బిక్షపతిని చావ ముక్కలు ఇవ్వమని అడిగాడు. డబ్బులు ఇవ్వాలని చెప్పడంతో ఆగ్రహించిన నిందితుడు దుర్భాషలాడుతూ, చంపాలనే ఉద్దేశంతో మూకుడులో మసులుతున్న వేడి నూనెను ఫిర్యాదిదారుపై పోశాడు. దీంతో ఫిర్యాదిదారికి కాళ్లపై గాయాలు కాగా, ప్రాణభయంతో అక్కడి నుంచి పారిపోయాడు. అదే రోజు గణపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయగా, అప్పటి ఎస్‌హెచ్ఓ ఉదయ్ కిరణ్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టు విచారణలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.డి. రఫీక్ వాదనలు వినిపించగా, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ జి. వెంకన్న ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ శ్వేత సాక్షులను ప్రవేశపెట్టారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి

### మున్సిపాలిటీ పరిధిలోని అంబారుపేట సమీపంలో ఘటన

మధిర ఏప్రిల్ 7 ప్రభాతవార్త

ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం అంబర్పేట శివారులో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని



నాగవరపాడు గ్రామానికి చెందిన తోక వెంకయ్య (55) దెందుకూరు గ్రామానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో నిదానపురం మాటూరుపేట రహదారి సమీపంలో ములుగుమాడు గ్రామానికి చెందిన. ననగంటి కోటేశ్వరరావు అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వస్తూ వెంకయ్య వాహనాన్ని ఎదురుగా ఢీకొట్టడంతో రోడ్డుపై పడి తలకు తీవ్ర గాయం తో రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతని వాహనంపై ప్రయాణిస్తున్న ఆత్కూరు గ్రామానికి చెందిన ఈదర శ్రీను అనే వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. ఎదురుగా వేగంగా వచ్చి ఢీకొట్టడం వలననే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రత్యక్ష సాక్షి ఇచ్చిన సమాచారంతో మృతుని కుటుంబ సభ్యులు సంఘటనపై మధిర రూరల్ పోలీస్ లకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి తెలిపారు. ఈ ప్రమాద సంఘటన కు సంబంధించి రెండు ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న ఇరువురు వ్యవసాయ కుటుంబానికి చెందిన రైతు లే కావడం గమనార్హం. తోక వెంకయ్య మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

## అటవీ శాఖచే ట్రాక్టర్ లోడ్ కర్ర పట్టివేత

### పదివేల రూపాయలు జరిమానా

కారేపల్లి ఏప్రిల్ 7 ప్రభాతవార్త

అటవీ శాఖ అనుమతి లేకుండా ట్రాక్టర్ ద్వారా కట్టెలు తరలిస్తున్న లోడును మంగళవారం కారేపల్లి గ్రామంలో అటవీ సిబ్బంది పట్టుకొని పదివేల రూపాయల జరిమానా విధించారు. వివరాలిలా ఉన్నాయి కారేపల్లి గ్రామానికి చెందిన ఎస్ కే బందేల్లి అనే వ్యక్తి ట్రాక్టర్ ద్వారా తరలిస్తుండగా పట్టుకున్నారు. కారేపల్లి గ్రామపంచాయతీలో ఇటీవల రహదారి ప్రక్కన చెట్ల కొమ్మలు తొలగించారు. తొలగించిన కర్రతోపాటు మరికొన్ని ట్రాక్టర్ లోడ్ చేసి ఇటుక బట్టీకి తరలించే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో సమాచారం తెలుసుకున్న బీట్ ఆఫీసర్ ఉష ట్రాక్టర్ను పట్టుకొని కారేపల్లి రేంజ్ కార్యాలయం తరలించారు.



## బోనాల సమర్పణతో ముగిసిన గురువమ్మ తల్లి జాతర

కారేపల్లి ఏప్రిల్ 7 ప్రభాతవార్త

సింగరేణి మండలం పేరుపల్లి గ్రామంలో గల గురువమ్మ తల్లి జాతరకు సంబంధించి చివరి రోజైనా మంగళవారం అమ్మవారికి గ్రామస్తులు బోనాలు సమర్పించడంతో జాతర ముగిసింది. గత ఐదు రోజులుగా ఈ ప్రాంతంలో అతి పెద్ద జాతరగా భావించి గురువమ్మ జాతరకు సమీప గ్రామాల నుండి ప్రజలు అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కులను చెల్లించుకున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాటు చేశారు. చివరి రోజైన మంగళవారం అమ్మవారికి సమర్పించిన వస్త్రాలు ఆలయ ప్రాంగణంలో నామమాత్రపు రుసుముతో గ్రామస్తులు కొనుగోలు చేశారు. జాతర సజావుగా సాగేందుకు సహకరించిన గ్రామ పెద్దలు పంచాయతీ వైద్య వివిధ శాఖలకు సిబ్బందికి కమిటీ కృతజ్ఞతలు తెలిపారు



## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టుకున్న చంద్రుగొండ పోలీసులు..

చంద్రుగొండ ప్రభాతవార్త

చంద్రుగొండ మండలం రేపల్లెవాడ గానుగపాడు గ్రామల మధ్యలో ఉన్న ఎదుళ్ళ వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా



ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ గారు తన సిబ్బందితో పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై శివరామకృష్ణ గారు మాట్లాడుతూ.... ఎలాంటి అనుమతులు లేకుండా రేపల్లెవాడ గ్రామం లోని ఎదుళ్ళ వాగు నుంచి ఇసుకను రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే ఇద్దరు డ్రైవర్ల పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పుల బాధతో తాపీ మేస్త్రి ఆత్మహత్య

మధిర (ఎర్రుపాలెం) ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మధిర (ఎర్రుపాలెం) ఏప్రిల్ 7 ప్రభాతవార్త ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ క్షణికావేశంలో తాపీ మేస్త్రి ఆత్మహత్య చేసుకున్న సంఘటన దెందుకూరు సకినవీడు గ్రామాల సరిహద్దు సుబాబుల్ తోటలో మంగళవారం వెలుగు చూసింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఎర్రుపాలెం మండలం రాజుల దేవరపాడు గ్రామానికి చెందిన లక్కిరెడ్డి గురువారెడ్డి (55) నైపుణ్యత కలిగిన తాపీ మేస్త్రి గా మండలంలో గుర్తింపు పొందారు. ఈయన ఇటీవల కాలంలో నిర్మాణం చేపట్టిన



గృహాలు బిల్లులు రాకపోవడం, తనకున్న కొద్దిపాటి పొలంలో వేసిన మిర్చి పంట ద్వారా నష్టపోవడం తదితర సమస్యల నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులు అప్పుల బాధలతో మానసికంగా ఇబ్బందులు పడుతున్నాడు. సోమవారం ఇంటి నుండి పనికి వెళ్తున్నానని తన ద్విచక్ర వాహనంపై బయలుదేరి వెళ్లిన ఆయన రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు ఆయన ఆచూకీ కోసం వెతికినప్పటికీ ప్రయోజనం లభించలేదు. కాగా మంగళవారం ఉదయం మండల పరిధిలోని సకిన వీడు మధిర మండలం దెందుకూరు శివారు లోని సుబాబుల్ తోటలో ద్విచక్ర వాహనం పడి ఉండడం చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి విగతజీవిగా ఉన్న దృశ్యాన్ని చూసిన రైతులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మృతుని కుటుంబ సభ్యులు పోలీసుల తో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి చనిపోయిన వ్యక్తి గురువారెడ్డిగా గుర్తించారు. సంఘటన జరిగిన ప్రాంతం మధిర రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండడంతో రూరల్ ఎస్సై భార్గవి సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గురువారెడ్డి ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు అన్న విషయం మండలంలో రాజుల దేవరపల్లి గ్రామంలో విషాదం నింపింది. మృతునికి భార్య ఇరువురు కుమారులు ఉన్నారు.




## హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష, 15 వేల జరిమానా

కారేపల్లి ఏప్రిల్ 7 ప్రభాతవార్త

వృద్ధురాలిని హత్య చేసిన సంఘటనలో నిందితుడికి యావజీవ కారాగార శిక్షతోపాటు 15వేల రూపాయలు జరిమానా విధిస్తూ రెండవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి వెంపటి అపర్ణ తీర్పు వెల్లడించారులైంగిక వాంఛ తీర్చమని అడిగితే తిరస్కరించినందుకు వృద్ధురాలిని హత్య చేసిన నిందితుడుఆదర్ల ఉపేందర్ (54 సం.)కు యావజ్జీవ కారాగార శిక్ష, 15 వేల రూపాయలు జరిమానా విధిస్తూ మంగళవారం రెండవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్వెంపటి అపర్ణ తీర్పు వెల్లడించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. 2021 ఏప్రిల్ 21న ఓ వృద్ధురాలిని దారుణంగా హత్య చేసిశరీర భాగాలను ముక్కలుగా చేసి రైలు పట్టాలపై పడవేసిన ఘటన ఖమ్మం జిల్లా కారేపల్లిలో పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కారేపల్లి అంబేద్కర్ కాలనీకి చెందిన ఆదెర్ల ఉపేందర్.. అనే వ్యక్తి భజ్యాతండాకు చెందిన అజ్మీరా నాజీ(70) అనే వృద్ధురాలిని లైంగిక వాంఛ తీర్చమని అడిగితే తిరస్కరించినందుకు తన ఇంటి వద్దనే హత్య చేశాడు. కాళ్లు, చేతులు, తలను మొండెం నుంచి వేరు చేసి బస్తాలో వేసుకుని మరో యువకుడి సాయంతో తరలించేందుకు ప్రయత్నించాడు. యువకుడు ఆ బస్తా గురించి అడగ్గా.. అది అడవి పంది అని, దుర్వాసన వస్తుండటంతో అటవీ అధికారులు చూస్తే కేసు అవుతుందని బయట పడవేస్తున్నానని నమ్మబలికి ఆ యువకుడి సాయంతో మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం తిర్లాపురం రైల్వే ట్రాక్పై పడవేశారు. అయితే, ఉపేందర్ మాటలతో అనుమానం వచ్చిన సదరు యువకుడు మూట విప్పి చూడగా అందులో మొండెం కనిపించింది. దీంతో భయాందోళనలకు గురైన సదరు యువకుడు కారేపల్లి పోలీసులకు సమాచారం అందించగా.. పోలీసులు ఉపేందర్ను పట్టుకుని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కాగా.. తాను లైంగిక వాంఛ తీర్చమని అడిగితే తిరస్కరించినందుకే హత్య చేశానని, శవాన్ని మాయం చేసేందుకే ఇలా చేశానని పోలీసుల ఎదుట ఒప్పుకున్నట్లు తెలిపారు.కేసు సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. నిందితుడిపై మోపిన అభియోగం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ కు సహకరించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, (ప్రస్తుతం రిటైర్డ్) అప్పటి విచారణ అధికారులు ఇన్స్పెక్టర్లు పి.సురేష్, శ్రీనివా సులు, ఆరిఫ్ అలీఖాన్, అదనపు ప్రభుత్వ న్యాయవాదిశి. స్వప్న, కారేపల్లి ఎస్సై గోపి,కోర్టు డ్యూటీ ఆఫీసర్/హెడ్ కానిస్టేబుల్ గి. వెంకటేశ్వరరావు, కోర్టు లైజనింగ్ కె.శ్రీకాంత్ (శీ)) యూసఫ్ (హోంగార్డ్) ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీసు అభినందించారు.

## కారు డ్రైవర్ కు జైలు శిక్ష

కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:

మహిళ మృతికి కారణమైన కార్ డ్రైవర్ కు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సాయిశ్రీ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... జూలూరుపాడు మండలం పడమటి నర్సాపురం కు చెందిన నివాసి నాచబోయిన ప్రశాంత్ జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో 22 ఏప్రిల్ 2016 న ఇచ్చిన తన ఫిర్యాదులో... తమ ఇంట్లో తల్లిదండ్రులు నాచబోయిన వెంకన్న , లలిత లు 21 ఏప్రిల్ 2016 రాత్రి నిద్రించుచుండగా మహీంద్రా కారు టీఎస్ 04 ఇజే 999 పాల్వంచకు చెందిన నందిగామ పవన్ కుమార్ తన కారును అతివేగంగా అజాగ్రత్తగా ఇంట్లోకి డాష్ ఇవ్వగా తన తల్లి నాచబోయిన లలిత తీవ్ర గాయాలై అక్కడికక్కడే చనిపోయిందని. అంతకుముందు 100 గజాల దూరంలో మాచినేపేట కు చెందిన లకావత్ సాయికుమార్, బోడా అశోక్ కుమార్ లు మోటార్ సైకిల్ నెంబరు ఏపీ 24 ఏఎల్ 1262 ను కు డ్యాస్ ఇవ్వగా వారిద్దరికీ తీవ్ర గాయాలు అయినవని ఫిర్యాదులో పేర్కొన్నారు. దింతో అప్పటి హెడ్ కానిస్టేబుల్ కే. రామ దాస్ కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి సబ్ ఇన్స్పెక్టర్. పి. శ్రీనివాస్ దర్యాప్తు అనంతరం కోర్టులో చేశారు. కోర్టులో 14 మంది సాక్షులను విచారించారు. విచారణ అనంతరం కారును డ్రైవ్ చేసిన నందిగామ పవన్ కుమార్ కు ఒక సంవత్సరం, 6 నెలల జైలు శిక్ష, ఐదువేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను ఏ.పీ.పీ. బి. విశ్వశాంతి నిర్వహించారు కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై జి. రాఘవయ్య ( కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సి. పి. ఉపేందర్ రావు లు సహకరించారు

# ఆరోగ్యం కోసం కలిసి శాస్త్రంతో నిలబడదాం: డిఎంఎండ్‌హెచ్‌ఓ



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** ఆరోగ్యం కోసం శాస్త్రంతో నిలబడదాం అని జిల్లా డిఎంఎండ్ హెచ్ ఓ డాక్టర్ తుకారం రాథోడ్ అన్నారు. ప్రజ పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలోని భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంగళవారం బూర్గంపహాడ్ మండలంలో నిర్వహించిన ర్యాలీలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాల నుండి మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని ఆరోగ్యం, శ్రేయస్సుపై అవగాహన నినాదాలు చేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బందిని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఆరోగ్య అవగాహన యొక్క ప్రాముఖ్యతను వివరించి, ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవ థీమ్ కలసి కలసి ఆరోగ్యంగా ఉండే ఆరోగ్యం కోసం కలిసి, శాస్త్రంతో నిలబడదాం అనే నినాదం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. నవీన్, మోహన్, ఎం.పి.హెచ్.ఈ.ఓ రవి, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




# గిరిజనులకు హోమియోపతి వైద్యంపై ఎంతో నమ్మకం ఉంది

**- గిరిజనులకు క్రమం తప్పకుండా హోమియో పతి వైద్యం చేసి వారికి సరిపడా మందులు అందజేయాలి**

**- ఐటిడిఏ అదనపు వైద్యాధికారి డాక్టర్ సైదులు**

**భద్రాచలం, ప్రభాతవార్త:** ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదేశాల



మేరకు ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులకు హోమియోపతి వైద్యంపై ఎంతో నమ్మకం ఉందని, అందుకు సుదూర ఆదివాసి గిరిజన గ్రామాలను నుండి వచ్చే గిరిజనులకు క్రమం తప్పకుండా హోమియో పతి వైద్యం చేసి వారికి సరిపడా మందులు అందజేసి వాడే విధానము గురించి తెలియజేయాలని ఐటిడిఏ అదనపు వైద్యాధికారి డాక్టర్ సైదులు సిబ్బందికి తెలిపారు. మంగళవారం నాడు భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఉన్న హోమియోపతి ఆయుష్ విభాగాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ రకాల రుగ్మతలకు మరియు జబ్బులకు హోమియోపతి వైద్యం చేయించుకోవడానికి ఎంతో నమ్మకముతో ఆయుష్ విభాగానికి వచ్చే రోగుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించి వారికి సరైన వైద్య సేవలు అందించి సరిపడా మందులు అందజేయాలని అన్నారు. ప్రతిరోజు ఆయుష్ విభాగము సమయానుకూలంగా తెరవాలని, సిబ్బంది అందరూ సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలని అన్నారు. అనంతరం ఆయుష్ విభాగంలోని రికార్డులు, రిపోర్టులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు.

# ఉన్నతస్థాయికి చేరాలంటే చదువే ఆయుధం

**- చెడుదారులు పట్టి జీవితం నాశనం చేసుకోవద్దు**

**- దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య**



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** యువతి యువకులు ఉన్నతస్థాయికి చేరాలంటే చదువే ఆయుధమని దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య అన్నారు చత్తీస్గఢ్ సరిహద్దు దుమ్ముగూడెం మండలంలోని వలస గొత్తి కోయ గ్రామం గద్దమడుగు గ్రామంలో మంగళవారం దుమ్ముగూడెం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామోత్సవం కార్యక్రమం నిర్వహించి గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మావోయిస్టు అనేది లేదని ఎవరైనా తప్పుడు మాటలతో తప్పుదోవ పట్టించాలని చూస్తే నమ్మవద్దని ఆయన హెచ్చరించారు చెడు దారులు అడవి దారులు పట్టి జీవితాలను నాశనం చేసుకోవద్దు మీకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీసుల వద్దకు రండి పోలీసు యంత్రాంగం మీకు ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని మీ సమస్యలను పరిష్కరించడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నాం అని అవగాహన కల్పించారుఈ సందర్భంగా మావోయిస్ట్ ప్రభావిత గ్రామాల నుండి ఉన్నత చదువులు చదివి ఉపాధ్యాయులుగా స్థిరపడికోయనర్సాపురం ఉపాధ్యాయుడు కల్లూరి జయబాబు నారాయణరావుపేట పిఇటి వెంకటేశ్వర్లు కోయనర్సాపురం గ్రామానికి చెందిన వాసం ఆదినారయణ దుమ్ముగూడెం జూనియర్ కాలేజీ లెక్చరర్ కెపిడి వరరాజుల చేత గ్రామస్తులకు అవగాహన కల్పించారు చదువు ఒక్కటే మన జీవితాలను మారుస్తుందని చదువును నిర్లక్ష్యం చేయొద్దని వారు సూచించారు మీ పిల్లలు చెడు దారుల్లోకి వెళ్లకుండా మంచి మార్గంలో ప్రయాణించి సమాజంలో గౌరవం పొందాలని చదువే అసలైన ఆయుధం పిల్లల భవిష్యత్తుపై పిల్లలకు ఐదో తరగతి వరకు స్థానికంగా మంచి విద్యను ఆ తర్వాత వారిని ప్రభుత్వ గురుకుల పాఠశాలలకు హాస్టల్స్ కు పంపించి ఉన్నత చదువులు చదివించాలని విద్య ద్వారానే పేదరికం నుంచి బయటపడటం సాధ్యమవుతుందని దుమ్ముగూడెం సీఐ తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో ఉత్తమ పిహెచ్‌సిగా పర్ణశాలకు అవార్డు

**- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ చేతులమీదుగా అవార్డు అందుకున్న పర్ణశాల వైద్యాధికారి రేణుకా రెడ్డి**






Government of Telangana

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

Certificate of Appreciation

This certificate is awarded by the Health, Medical & Family Welfare Department, Government of Telangana to PHC Parnasala, Bhadradri Kothagudem in PHC Category for exemplary performance in Health Care Service delivery as part of Praja Paalana - Pragathi Pranalika Programme on World Health Day held on 7th April, 2026.

Commissioner, Health & Family Welfare and Mission Director NHM, Government of Telangana

Principal Secretary, Health, Medical and Family Welfare Department, Government of Telangana




**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వరల్డ్ హెల్త్ డే సందర్భంగా ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించినందుకు గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పి హెచ్ సి ని ఉత్తమ పి హెచ్ సి గారాష్ట్ర ప్రభుత్వంఎంపిక చేసింది ఈ సందర్భంగా హైదరాబాదులోని రవీంద్ర భారతిలో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో పర్ణశాల పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ రేణుకారెడ్డి కి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా అవార్డును ప్రశంస పత్రాన్ని అందజేశారువైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రభుత్వం చేపట్టిన అన్ని కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకొని వెళ్ళటం ప్రజలకు ఉత్తమ సేవలు అందించడం లో ఆసుపత్రి ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ కు అనుగుణంగా నడపడం లో పి హెచ్ సి పర్ణశాల రాష్ట్రంలో లో మొదటి స్థానంలో ఉన్న సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఈ అవార్డును అందించింది ఈ సందర్భంగా పర్ణశాల వైద్యాధికారి సిబ్బందిని పలువురు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దుమ్ముగూడెం మండల అధికారులు అభినందించారు

# ఔదార్యం చాటుకున్న డల్లాస్ టెక్సాస్ యుఎస్ఏ ఎన్ఆర్ఐలు

**- నూతన అంగన్వాడి భవనాన్ని నిర్మించిన ఎమ్మెస్ సెరెంగెటి ఎస్టేట్స్**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త: బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఉప్పుసాక గ్రామ పంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ ఆదివాసి గ్రామంలో అంగన్ వాడి కేంద్రం లేకపోవడంతో గ్రామస్తులు సామాజిక సేవకులు ఉపాధ్యాయులు రుప్లనాయక్ చొరవతో ఖమ్మం కు చెందిన కొంగర పురుషోత్తమరావు రామచంద్ర రావు దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించి తమ కుటుంబ సభ్యుల సహకారంతో సుమారు రెండు లక్షల రూపాయల వ్యయంతో అంగన్వాడి కేంద్రాన్ని నిర్మించారు. ఈ అంగన్వాడి భవనాన్ని మంగళవారం సిడిపిఓ రేవతి ప్రారంభించి భవనాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టుకు అప్పగించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతాల వేడుకలు నిర్వహించారు. ఔదార్యం చాటుకున్న యూఎస్ఏ టెక్సాస్, డల్లాస్ కు చెందిన ఎంఎస్ సెరెంగేటి ఎస్టేట్స్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, వార్డు సభ్యులు భీమరాజు, భద్రయ్య ,దేవయ్య ,జోగయ్య, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# వైద్య ఆరోగ్య శాఖలో ఉత్తమ ప్రోగ్రాం అధికారిగా డాక్టర్ పుల్లారెడ్డికి అవార్డు

**- జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న డాక్టర్ పుల్లారెడ్డి**



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వరల్డ్ హెల్త్ డే సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా టిబి లెప్రసీ సర్వేలైన్స్ ఐ డి ఎస్ పి ప్రోగ్రాం అధికారి డాక్టర్ పుల్లారెడ్డి కి ఉత్తమ సేవల అందించినందుకు గాను ఉత్తమ ప్రోగ్రాం అధికారిగా ఎంపిక చేశారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా ఆయన అవార్డు స్వీకరించారు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ అవార్డును డాక్టర్ పుల్లారెడ్డి కి జిల్లా కలెక్టర్ అందించారు ఈ సందర్భంగా డాక్టర్ పుల్లారెడ్డిని పలువురు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది పలువురు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దుమ్ముగూడెం మండల అధికారులు అభినందించారు.

# అగ్ని బాధిత కుటుంబానికి చేయూత

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



దుమ్ముగూడెం మండలంలోని గౌరారం గ్రామ పంచాయతీ పరిధిలోని పైడాకుల మడుగు గ్రామంలో గల వర్సా రాముడు పూరిళ్ళు గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధం అయ్యింది విషయం తెలుసుకున్న లక్ష్మీనగరం గ్రామానికి చెందిన కోట్ల రమేష్ మానవత్వంతో స్పందించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి స్థానిక సర్పంచ్ శ్యామల రవివర్మ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి బియ్యం మంచి నూనె కూరగాయల వాటర్ క్యాన్ బ్రెడ్ బిస్కెట్లు దాదాపు 3000/రూ విలువ గల నిత్యావసర సరుకులు అందించి అండగా నిలిచారు ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు వర్సా వీరాస్వామి, స్థానికులు శ్యామల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలే అప్రమత్తంగా వ్యవహరించాలి

## - మండలకేంద్రంలో ఎన్డీఆర్ఎఫ్ అవగాహన కార్యక్రమం




బూర్గంపహాడ్, ప్రభాతవార్త:ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలే అప్రమత్తంగా ఉండాలని ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించడంలో ప్రజల అవగాహన కీలకమని ఎన్డీఆర్ఎఫ్ అధికారులు పేర్కొన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశంలో సుమారు 16 బెటాలియన్లతో పని చేస్తున్న నేషనల్ డిజాస్టరట్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్డీఆర్ఎఫ్) 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో మాత్రమే కాకుండా విదేశాల్లో కూడా సేవలందిస్తోందని అన్నారు. ఇటీవల శ్రీలకంలో కూడా సహాయక చర్యలు చేపట్టినట్లు వివరించారు. అయితే విపత్తు సంభవించిన వెఉంటనే ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ప్రతి చోటుకు చేరుకోవడం సాధ్యం కాదని, అందుకే స్థానిక ప్రజల అవగాహన అత్యంత అవసరమని తెలిపారు. విపత్తులు రెండు రకాలుగా ఉంటాయని ఒకటి మనుషుల వల్ల జరిగే మ్యాన్ మేడ్ విపత్తులుగా కాగా, మరొకటి ప్రకృతి వైపరీత్యాలు, భూకంపాలు, వరదలు, అగ్ని ప్రమాదాలు వంటి సంఘటనలు ఎప్పుడు సంభవిస్తాయో చెప్పలేమని, సమాచారం అందేలోపు నష్టం జరిగే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రత్యేకంగా గోదావరి పరివాహక ప్రాంతాల్లో ప్రతి ఏడాది వరదలు సంభవిస్తున్నాయని, అలాంటి సందర్భాల్లో అధికారులు ముందుగానే గ్రామాలను ఖాళీ చేయాలని సూచిస్తారని, అయితే చాలా మంది ప్రజలు ఆ సూచనలు పాటించకుండా చివరి నిమిషం లో సహాయం కోరడం వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని అధికారుల హెచ్చరికలను పాటించాలని అన్నారు. గ్రామం మునిగే పరిస్థితి ఉంటే వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిబిరాలకు వెళ్లాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో విపత్తులపై అవగాహన పెంపొందించడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ప్రజలే భాగస్వామ్యులుగా ఎలా స్పందించాలో తెలియజేయడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. తాము చేసి చూపించిన పలు అంశాలను అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన విధంగా స్పందించేందుకు దోహదపడతాయని అన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కేఆర్ ప్రసాద్, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ తుకారం రాథోడ్, ఎంపీడీవో జములారెడ్డి, ఎంఈవో యదుసింహారాజు, సర్పంచ్ మందా నాగరాజు, ఎస్ఐ మేడ ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ సమ్మయ్య, ఆర్ ఐ లీలవీర్రాజు, పంచాయితీ కార్యదర్శులు, జీపీవోలు, సీసీలు, హెల్త్ సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో జల మహోత్సవం

## - రేగుబల్లి గ్రామపంచాయతీలో హాజరైన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలంలోని రేగుబల్లి గ్రామ పంచాయితీలో మంగళవారం మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో హర్ గర్ జల్ జల మహోత్సవం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలతో కలసి ఎమ్మెల్యే తాగునీటి వినియోగం మరియు మిషన్ భగీరథ నీటి యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే నినాదాలతో ప్లకార్డులతో గ్రామములో ర్యాలీ నిర్వహించారు ట్యాంకు లోని నీటిని గ్రామంలోకి విడుదల చేసి నీటి సరఫరా ను పరిశీలించారు స్వయంగా ఎమ్మెల్యే చేతులతో ఒక ఇంటి లోని నల్లాను తిప్పి నీటతో నిండిన బిందెను ఆ ఇంటి మహిళకు అందజేశారు అనంతరం గ్రామంలోని 60 వేల లీటర్ల సామర్థ్యము కలిగిన నీటి ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు ఈ గ్రామ సభలో మిషన్ భగీరథ శాఖ వారు త్రాగునీటి వినియోగంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మిషన్ భగీరథ నీటి యొక్క ప్రాముఖ్యతను మినరల్ నీటికి మిషన్ భగీరథ నీటికి ప్రమాణాలలో గల వ్యత్యాసాన్ని రెసిడ్యువల్ క్లోరిన్ మరియు బల్బు టెస్టుల ద్వారా గ్రామస్తులకు తెలియజేశారు రేగుబల్లి గ్రామపంచాయతీలో ఉన్న అన్ని ఇళ్లకు నల్ల కలెక్షన్లు ఉన్నాయని అవి పనిచేస్తున్నాయని వివరించారు త్రాగునీటి విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు బాధ్యతలతో కూడిన ప్రతిజ్ఞను అధికారులు గ్రామస్తులు అందరితో చేయించారు గ్రామంలోని త్రాగునీటి సరఫరాకు 30 సంవత్సరాల నుంచి కృషి చేస్తున్న పంచాయతీ గుమాస్తా నరసింహారావును ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరియు సర్పంచ్ సన్మానించారు గ్రామ పంచాయతీ సర్పంచ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని రేగుబల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసినందుకు మిషన్ భగీరథ శాఖ వారికి అలాగే ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు మాట్లాడుతూ త్రాగునీటి అవసరాలను మరియు మిషన్ భగీరథ ప్రాముఖ్యతను నీటి కలుషితం వలన కలిగే వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ శాఖ వారిని గ్రామ సర్పంచ్ ని గ్రామ పాలకవర్గాన్ని అభినందించారు ఇలాంటి కార్యక్రమాలు మండలంలో గల 37 పంచాయతీల్లో జరపాలని మిషన్ భగీరథ శాఖ వారిని ఆదేశించారు వినూత్న రీతిలో చేపట్టిన ఈ యొక్క కార్యక్రమాన్ని అన్ని పంచాయతీల్లో విజయవంతంగా జరిపించి మండల ప్రజలందరికీ అవగాహన కల్పించాలి అని ఎమ్మెల్యే మిషన్ భగీరథ శాఖ అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ వివేక్ రామ్ సర్పంచ్ విజయ కుమారి ఉప సర్పంచ్ ఖాదర్ మిషన్ భగీరథ డిఇలు రవితేజ ఏసుబాబు ఏఈ లు ఉపేంద్ర జాన్ ల్యాబ్ సిబ్బంది రామకృష్ణ రఘు శ్రీను పంచాయితీ సిబ్బంది రేగుబల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి

## - దుమ్ముగూడెం తాసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించిన ఆ సంఘం నాయకులు



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణుల సంఘం అధ్యక్షుడు కడియాల సత్యనారాయణ ఆదేశాల మేరకు దుమ్ముగూడెం మండలం తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ కు నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై దుమ్ముగూడెం మండల నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు మంగళవారం వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణులు మాట్లాడుతూ మా యొక్క కులవృత్తిని వేరే కులం వాళ్లు చేయకుండా మా కులవృత్తికి పేటెంట్ హక్కులు కల్పిస్తూ జిఓ తీసుకురావాలనీ కుల వృత్తిదారులను కులము పేరుతో వేరే కులం వాళ్లు దూషించకుండా ఉండాలంటే వారిపై కులవృత్తి కుల దూషణగా అట్రాసిటీ కేసు నమోదు చేసే విధంగా జీవో తీసుకురావాలనీ కుల వృత్తిదారులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలనీ రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి అదేవిధంగా నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ఆ సంఘం దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు పొడకల పల్లి కరుణాకర్ ఉపాధ్యక్షుడు రామవరపు మధు కార్యదర్శి సుంకరి ప్రసాద్ మరియు సభ్యులు పొడకలపల్లి రాము నాగార్జున వీరయ్య ప్రేమ్ కుమార్ శ్రీను రాజు శంకర్ దుర్గ దిలీప్ సోను సమ్మయ్య నరేష్ రమేష్ గోపాలం లక్ష్మణరావు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుగొండ తహశీల్దార్‌గా జగదీశ్వర ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ

**చంద్రుగొండ ప్రభాతవార్త:** సాధారణ డిప్యూటేషన్ బదిలీల్లో భాగంగా ఆళ్లపల్లి తహశీల్దార్‌గా పనిచేస్తూ జగదీశ్వర ప్రసాద్ డిప్యూటేషన్ పై చంద్రుగొండ తహశీల్దార్‌గా బదిలీపై వచ్చారు. మంగళవారం రెవిన్యూ కార్యాలయంలో డిప్యూటేషన్ తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ




విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్ బి సంధ్యారాణి ఆళ్లపల్లి డిప్యూటేషన్ తహశీల్దార్ గా బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ ను కార్యాలయం సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఇల్లందులో కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు

- నిరక్ష్యంపై కఠిన చర్యలు
- ఇద్దరు వార్డెన్ల సస్పెన్షన్ ఆదేశాలు..
- ఆసుపత్రి సేవలపై ఆగ్రహం



**ఇల్లందు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** ఇల్లందు పట్టణంలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా పర్యటిస్తూ ప్రభుత్వ ఆసుపత్రి, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలు, వివిధ వసతి గృహాలను సమగ్రంగా తనిఖీ చేశారు. వైద్య సేవలు, విద్యార్థుల సంక్షేమం, ఆహార నాణ్యత, పరిశుభ్రత, మౌలిక వసతులపై లోతుగా పరిశీలించి లోపాలు గమనించిన చోట్ల కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులనుఆదేశించారు. మొదటగా వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్, ఆసుపత్రి నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి ఎదుట ప్రైవేట్ అంబులెన్స్ నిలిపివుంచడం, అనుమతులు లేకుండా కార్యకలాపాలు నిర్వహించడం పట్ల అధికారులను ప్రశ్నించారు. ఇన్‌పేషెంట్ విభాగంలో రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించి కేసుల అధిక సంఖ్యపై అధ్యయనం చేయాలని సూచించారు. అత్యవసర సమయంలో ప్రైవేట్ అంబులెన్స్ నిరక్ష్యంతో రోగి మరణించిన ఘటనపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు ఆదేశించారు. అత్యవసర సేవల్లో ఎటువంటి లోపాలు సహించబోమనిహెచ్చరించారు. తదుపరి ట్రైబల్ వెల్ఫేర్ ఎస్టీ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, ఆహార నాణ్యత, మెనూ అమలు, పరిశుభ్రతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని తక్షణ పరిష్కారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలుర పాఠశాలలో మెనూ పాటించకపోవడం, పరిశుభ్రత లోపాలు గమనించి తీవ్రంగాస్పందించారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వార్డెన్ భరత్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహంలో విద్యార్థులు, సిబ్బంది ఎవరూ లేకపోవడం గమనించి ఆశ్చర్యం వ్యక్తం చేసిన కలెక్టర్, నిర్వహణలో నిరక్ష్యం స్పష్టంగా కనిపించడంతో వార్డెన్ నరేష్‌ను సస్పెండ్ చేయాలని ఆదేశించారు. బీసీ బాలుర వసతి గృహంలో కూడా భోజనం ఆలస్యంగా సిద్ధం కావడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు సమయానికి నాణ్యమైన ఆహారం అందించాల్సిన బాధ్యతను గుర్తుచేశారు. వసతి గృహాల నిర్వహణలో నిరక్ష్యం ప్రదర్శించిన ఇద్దరు వార్డెన్లపై సస్పెన్షన్ ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్, విద్య, వైద్యం, సంక్షేమ రంగాల్లో ఎటువంటి నిరక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో అధికారులు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ తనిఖీలలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి. హర్షవర్ధన్, ఆర్ఎంఓ రామ్ నివాస్, డాక్టర్ ప్రత్యూష, వసతి గృహాల వార్డెన్లు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







## ఏరియాలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**రుద్రంపూర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలో మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్స వం నిర్వహించారు. ఏరియా హెల్త్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం శాలేంరాజు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని మొదటి ప్రాధాన్యంగా తీసుకొని, మంచి ఆహారం, వ్యాయామం, పరిశుభ్రతను అలవాటుగా మార్చుకుంటేనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని,ఆరోగ్యం బాగుంటేనే సంస్థ బాగుంటుందని సూచించారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లలిత కుమారి మాట్లాడుతూ... ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి పోషకాహారం తీసుకోవాలని, నిత్యం వ్యాయామం చేయడం, సమయానికి నిద్రపోవడం వంటి మంచి అలవాట్లు పాటించడం



ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చుని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ. టు జీఎం కోటి రెడ్డి, ఏజీఎం (పర్సనల్) జి.వి. మోహన్‌రావు, ఏజీఎం(ఫైనాన్స్) బీభత్సా, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లలిత కుమారి, రుద్రంపూర్ డిస్పెన్సరీ సూపరింటెండెంట్ డాక్టర్ పరశురామ్, ఇతర అధికారులు, జిఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలు పాటించాలి

**- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**కొత్తగూడెం హెల్త్ రన్‌లో పాల్గొన్న కొత్వాల**

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:

సుఖమయ జీవనం కోసం ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలు పాటించాలని, ఆరోగ్యమే మహాభాగ్యం అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా యశోదా హాస్పిటల్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ల సహకారంతో నెక్సస్ 26 హెల్త్ రన్ కార్యక్రమం నిర్వహించారు. కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రి నుండి ప్రకాశం స్టేడియం వరకు జరిగిన హెల్త్ రన్ లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న, మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి లతో పాటు కొత్వాల, సిపిఐ కార్యదర్శి సాబీర్ పాషా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు




పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... నిత్యం వ్యాయామం, వాకింగ్, రన్నింగ్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి ఆరోగ్య సూత్రాలు పాటించాలని అన్నారు. వైద్యులు దేవులతో సమానమని, కరోనా వంటి విపత్కర స్థితులలో వైద్యులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వేలాది మంది ప్రాణాలు కాపాడారని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో రైల్వే బోర్డు మెంబెర్ శ్రీనివాసరెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు, వైద్యులు, పోలీస్ శాఖ, యశోదా హాస్పిటల్స్ వైద్యులు, ప్రభుత్వ వైద్య కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:**

ప్రజలు తమ నివాస ప్రాంతాలను, పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలనీ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని పాత పాల్వంచ 46వ డివిజన్ గడియకట్టలో కార్పొరేటర్ కొత్వాల విమలాదేవితో కలిసి కొత్వాల విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ లలో అధికారులు మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. నివాస ప్రాంతాల్లో డ్రైన్లు, రోడ్లు నిర్మించాలని, మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు



తీసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రాము, సిబ్బంది యూసుబ్, త్రిదేవ్, గడియకట్ట వాసులు దేశబోయిన వెంకటేశ్వర్లు, అగ్నిమండలం భాస్కర్, మసనం శరత్, కోసూరి కిరణ్, వంగా రమేష్, బూసి శ్రీను, యాటా నాని, బర్ల అన్వేష్, ధర్మరాజుల రమేష్, మెడికల్ నాని, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశం పొందిన 48 మంది సాయి ఎక్సలెంట్ విద్యార్థులు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 7:**

మండల కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ పాఠశాలకు చెందిన 48 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశం కోసం అర్హత సాధించారు. పాఠశాలకు చెందిన మొత్తం 50 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 48 మంది ప్రతిభను చాటినట్లు ఆ పాఠశాల డైరెక్టర్ జక్కుల శివకుమారి మంగళవారం తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ కూడా చాలా అవసరమని, సాయి ఎక్సలెంట్ పాఠశాలలో నవోదయ, గురుకుల, ఏకలవ్య, మోడల్ స్కూళ్లలో ప్రవేశానికి అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతిభను చాటిన విద్యార్థులకు పాఠశాలలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఆరెబోయిన హుస్సేన్, ఆరెబోయిన నాగలక్ష్మి ్ర, ఉపాధ్యాయులు నాగరాజు, అనిత, అశోక్, నభీన, రమేష్, దుర్గ భవాని, సత్యావతి, ప్రశాంతి, నభీన, ఉదయభాను, పావని, విద్య, కళ్యాణి, భార్గవి, నందిని, శిరీష, అరుణ, రమాదేవి, సౌజన్య, త్రివేణి, ఉమా, హైమావతి, శాంతమ్మ, భాస్కర్ ఉన్నారు.

## నాయి బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలి

**- తహాశీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేత**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 7:**

నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ తూమాటి శ్రీనివాస్ కు నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కడియాల సత్యనారాయణ ఆదేశాల మేరకు సంఘం మండల అధ్యక్షుడు కడియాల శ్రీను ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వృత్తిదారులైన నాయి బ్రాహ్మణులను కులం పేరుతో దూషిస్తే కఠినంగా శిక్షి ంచేందుకు అట్రాసిటీ యాక్ట్ తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుల వృత్తిని నమ్ముకున్న నాయి బ్రాహ్మణులు కాకుండా ఇతరులు ఈ వృత్తిలోకి రాకుండా పేటెంట్ హక్కులు కల్పించాలన్నారు. గత ప్రభుత్వం హయాంలో కుల వృత్తిలో ఉన్న నాయి బ్రాహ్మణులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసేందుకు దరఖాస్తులు స్వీకరించారని, వీరిలో కొంత మంది వృత్తి దారులకు మాత్రమే లక్ష రూపాయిల ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. ఆన్లైన్లో ధరఖాస్తులు ఇప్పటికీ బిసి కార్పోరేషన్ కార్యాలయంలో ఉన్నాయన్నారు. మండల కేంద్రాల్లో కుల వృత్తిదారులు బార్బర్ షాపులను అద్దెగదుల్లో నిర్వహించలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కుల వృత్తిదారులకు బార్బర్ షాపులను కేటాయించేందుకు ప్రభుత్వం కామన్ షెడ్లను నిర్మించాలని కోరారు. నాయి బ్రాహ్మణులు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యేందుకు రాజకీయ రిజర్వేషన్లను కల్పించాలని అన్నారు. కుల వృత్తి దారుల అభివృద్ధికి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మాడుగుల నాగరాజు, రమేష్, సురేష్, కళ్యాణ్, మణికుమార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేసేందుకే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్

- అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ
- కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన శాసనసభ్యులు
- నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహప్రవేశాల్లో పాల్గొన్న శాసనసభ్యులు



**చంద్రుగొండ ప్రభాతవార్త:** బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేసేందుకే ప్రభుత్వం కళ్యాణలక్ష్మి ్ర, షాదీముబారక్ పథకాలను అమలు చేస్తోందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. సోమవారం చంద్రుగొండ మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ముందుగా చంద్రుగొండ రైతు వేదికలో 37 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి ్ర , షాదీ ముబారక్, చెక్కులను పంపిణీ చేశారు. అక్కడి నుంచి తిప్పనపల్లి, దామరచర్ల, గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలలో ఆయన పాల్గొని లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు జారె ఆదినారాయణ మాట్లాడుతూ.... గ్రామాల్లో బాల్య వివాహాలు అరికట్టడంలో షాది ముబారక్, కళ్యాణ లక్షి ్ర, పథకాలు సఫలీకృతమయ్యాయి అన్నారు. దీంతో బాలింత మరణాలు, నవజాత శిశువుల మరణాలు, గణనీయంగా తగ్గయన్నారు. కావున గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు బాధ్యతహితంగా ఉంటూ బాల్యవివాహాలు అరికట్టడంలో సహకరించాలని కోరారు. గతంలో కళ్యాణ లక్షి ్ర షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ సంవత్సరాల తరబడి ఆగాల్సిన పరిస్థితి ఉండేదని. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో వివాహం జరిగిన రెండు మూడు నెలల్లోనే లబ్ధిదారులకి పథకం వర్తింప చేస్తున్నామని అన్నారు. అలాగే ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్య చికిత్సలు చేయించుకున్న వారు ఆసుపత్రికి సంబంధించిన లైసెన్సు, బిల్లులు, లబ్ధిదారుని అడ్రస్ వివరాలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేస్తే వెంటనే వారికి కూడా సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందజేయబడుతుంది అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను ప్రతి ఇంటిని పరిశీలించి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను పంచుకుంటానని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలలో పాల్గొన్న శాసనసభ్యుడికి లబ్ధిదారులు పూల వర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించి తేనేటి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, ఎస్సై శివరామకృష్ణ, అగ్రికల్చర్ ఏవో వినయ్, ఎంపీవో ఖాన్, చంద్రుగొండ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, ఉపసర్పంచ్ అంతటి రామకృష్ణ, తిప్పనపల్లి సర్పంచ్ ధరావత్ రామారావు, వార్డు సభ్యులు బుంగ శ్రీను, షేక్ ఇమ్రాన్, పంతులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, నల్లమోతు రమణ, గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్, మండల నాయకులు సారేపల్లి శేఖర్, కేశబోయిన నర్సింహారావు, పుల్లయ్య, మనోహర్, బడుగు కృష్ణవేణి, ఇజం అప్పారావు, పోకలగూడెం సర్పంచ్ గుగులోత్ బాబు, బి కోటేశ్వరరావు, కాశీ విశ్వనాథ్, చిన్నంశెట్టి మహేష్, అన్వర్, షాబిర్, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.



## ఉద్యోగుల పారదర్శక విధుల నిర్వహణకే బయోమెట్రిక్

**- పర్యావరణ పరిశుభ్రతకై బాధ్యతతో పని చేయాలి**

**- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత**

మధిర ఏప్రిల్ 7 ప్రభాతవార్త :





మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత పర్యావరణ పరిశుభ్రత అంశాలపై ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉన్నదని చైర్పర్సన్ సామినేని సుజాత అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య సిబ్బంది బయోమెట్రిక్ విధానాన్ని ఆమె పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది బయోమెట్రిక్ విధానాన్ని పాటించడం ద్వారా పారాదర్శకమైన హాజరు విధానంతో పాటు ప్రభుత్వ ఆమోదిత ఆన్లైన్ విధానం ద్వారా ఉద్యోగులకు జీతభత్యాలు అందించే అవకాశం మెరుగుపడుతుందని అన్నారు. సిబ్బంది ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ మధిర పట్టణ పరిశుభ్రత విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని ప్రతి ఒక్కరిది బాధ్యతగా మారాల్సిన అవసరం ఉన్నదని చైర్ పర్సన్ సిబ్బందిని కోరారు. టీబి అవగాహన క్యాంపులో చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్:తీపి రహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలన్న లక్ష ్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం మడుపల్లిలోని సబ్ సెంటర్లో అవగాహన క్యాంపును ఎక్సే కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చైర్పర్సన్ సుజాత వైస్ చైర్ పర్సన్ కోనాధనికుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్లు ప్రభుత్వ వైద్యులు పృథ్వి నాయక్ వైద్య సిబ్బంది




## మైనింగ్ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే చర్యలు తప్పవు....

**- తాసిల్దార్ ఉషా శారద**

ఎర్రుపాలెం, ఏప్రిల్ 7: ప్రభాతవార్త:



ఎర్రుపాలెం మండల పరిధిలో మైనింగ్ అనుమతులు లేకుండా తమ ఇష్టానుసారంగా అక్రమంగా మట్టిని తరలించే వారిపై ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ మన్నె ఉషా శారద హెచ్చరించారు. తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో కొందరు మైనింగ్ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. మండలంలో మైనింగ్ పరంగా అనుమతులు లేని కొండలు,క్వారీలు, మట్టి గుట్టల నుండి అక్రమ తోలకాలు జరిపితే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. మైనింగ్ లీజ్ పర్మిషన్ దారులు భూగర్భ పర్యావరణ శాఖల నిబంధనలకు లోబడి మట్టి తరలించాలన్నారు. ఆర్టిఏ శాఖ ఇచ్చిన పరిమితికి మించి వాహనాలలో అధికలోడుతో మట్టి తరలించవద్దని అన్నారు. గతంలో కూడా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి,పెనాల్టీలు విధించినట్లు తెలిపారు. మండలంలో కొందరు వ్యక్తులు అనుమతులు లేకుండా వ్యవసాయేతర భూముల నుండి వారి ఇష్టానుసారంగా మట్టిని తరలిస్తున్నారని అట్టివారి పై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా అనుమతులు లేకుండా ఇసుకను తరలించిన అట్టి వాహనాలు వాహనాలను సీజ్ చేయటం జరుగుతుందన్నారు. మట్టిని,ఇసుకను తరలించే ప్రతి వాహనానికి ఖచ్చితమైన మైనింగ్ అధికారులు మంజూరు చేసిన పర్మనెంట్ కూపన్ ఉండాలన్నారు. మైనింగ్ శాఖ పర్మిట్ మంజూరు చేసిన క్వారీల నుండే మట్టిని తరలించాల్సి ఉంటుందన్నారు.దీనికి విరుద్ధంగా ఇష్టానుసారం గా మట్టిని తరలించే వారిపై చర్యలు తీసుకొని అట్టి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రవికుమార్ పాల్గొన్నారు.

## ముదిగొండ పోలీస్ స్టేషన్ సందర్శించిన విద్యార్థులు

**- అవగాహన పెంపుకు వినూత్న కార్యక్రమం**

ముదిగొండ ప్రభాతవార్త, ఏప్రిల్ 7:

పమ్మి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు చెందిన 4, 5వ తరగతి విద్యార్థులు ఈరోజు ముదిగొండ పోలీస్ స్టేషన్ను సందర్శించారు. తొలిసారిగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పోలీస్ స్టేషన్కు రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా విద్యార్థులు పోలీస్ స్టేషన్లోని వివిధ విభాగాల పనితీరును దగ్గరగా పరిశీలించి, పోలీసుల విధులు ఎలా ఉంటాయో తెలుసుకున్నారు. సీఐ మురళి విద్యార్థులను ప్రేమగా ఆప్యాయంగా పలకరిస్తూ, పలు అంశాలపై ముచ్చటించారు.అలాగే, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు లేదా దరఖాస్తు ఎలా ఇవ్వాలి అనే అంశంపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. చదువు, క్రమశిక్షణ, సమాజ పట్ల



బాధ్యత వంటి విషయాల్లో ఎలా మెలగాలో కూడా సూచనలు చేశారు.విద్యార్థులను ప్రభుత్వ కార్యాలయాలకు తీసుకువచ్చి, వారికి ప్రాక్టికల్ అవగాహన కల్పించేందుకు కృషి చేసిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను సీఐ మురళి అభినందించారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పోలీసుల పట్ల గౌరవాన్ని పెంపొందించడమే కాకుండా, సమాజంపై బాధ్యతాయుతమైన దృక్పథాన్ని పెంచడంలో ఉపయోగపడిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## న్యూ లక్ష్మీపురంలో చలివేంద్రం ప్రారంభం

ముదిగొండ ప్రభాతవార్త, ఏప్రిల్ 7:

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని న్యూ లక్ష్మీ ్మపురంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని ఎంపీడీఓ భాస్కర్ రావు, ఎంపీఓ వాల్మీకి కిషోర్, సర్పంచ్ సలీమా ఖాసీం బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండల తీవ్రతలో బాటసారులు, కూలీలు, సాధారణ ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరమని తెలిపారు.గ్రామంలో అవసరమైన కనీస వసతుల కల్పనలో పంచాయతీ ఎప్పుడూ ముందుంటుందని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ సిబ్బంది,



గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోవిందాపురం ఏ గ్రామ రైల్వే గేటు వద్ద అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ఎంపి వినతి

బోనకల్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామంలో ఉన్న రైల్వే గేటు వద్ద అండర్ బ్రిడ్జి లేకపోవడం వల్ల గ్రామస్తులు రైతులు వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంగళవారం ఎంపీ రఘురామరెడ్డి కి వినతి పత్రం ద్వారా ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగినది. గోవిందాపురం ఏ గ్రామంలో డిప్యూటీ సీఎం ద్వారా రోడ్డు నిర్మాణం జరిగినది. కానీ రైల్వే గేటు వద్ద గంటలు తరబడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని ఎంపీ దృష్టికి తీసుకు వెళ్లి వినతి పత్రం సమర్పించగా , త్వరలోనే రైల్వే అధికారులతో మాట్లాడి అండర్ బ్రిడ్జి (ఆర్ యు బి )నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినారు. అదేవిధంగా గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన ఇస్రం వినోద్ భాగం లక్షి ్మ కి సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించినారు. లబ్ధిదారులు ఎంపీ కి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భాగం నాగేశ్వరరావు.ఉమ్మనేని కృష్ణ. ఇస్రం వినోద్ మొదలగు వారు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి...

**- కొనుగోలు కేంద్ర ప్రారంభంలో సర్పంచ్ స్వప్న...**

చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 7:

మొక్కజొొన్నొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తాళ్ళూరి స్వప్న రైతులకు సూచించారుమండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులకు మద్దతుగా ప్రభుత్వం క్వింటాకు రూ. 2,400 ధరతో, ఎకరానికి 26 క్వింటాళ్ల చొప్పున మొక్కజొన్నను కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.మొక్కజొన్నకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నందుకు గ్రామ రైతులు ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేశారు. రైతులకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ



కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ,చింతకాని మహిళా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, చింతకాని సీఈఓ శ్రీనివాసరావు, ఏఈఓ కార్తీక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, నాయకులు చామర్తి కృష్ణమాచారి, వార్డు సభ్యులు తోటకూరి హరీష్, గమ్మిడి శీను, తాళ్ళూరి రమేష్, తోటకూరి సైదేశ్వరరావు, నరసింహారావు, తన్నీరు పుల్లారావు, మాజీ సర్పంచ్ ఆలస్యం నాగయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెట్టల కృష్ణ, ఉపాధ్యక్షులు యరమల ప్రసాద్, ముల్లంగి కోటయ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## మండలంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి పర్యటన

**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**ముదిగొండ ప్రభాతవార్త :** ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి మండలంలో పర్యటిస్తూ పమ్మి, వల్లభి, గంధసిరి, పెద్దమండవ గ్రామాల్లో పలు సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధికి మౌలిక వసతుల కల్పన



గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి, స్థానిక నాయకులు, అధ్యక్షులు,

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పొన్నెకంటి

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:**
రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని రవీంద్రభారతిలో సోమవారం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతిల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమాచార హక్కు చట్టం తెలంగాణ రాష్ట్ర కమిషనర్లు పివి శ్రీనివాసరావు, మహసిన పర్వీన్, దేశాల భూపాల్, అయోధ్య రెడ్డి లు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల ప్రతినిధులు ఈ అవగాహన సదస్సుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పొన్నెకంటి సంజీవరాజును ఏకగ్రీవంగా ఎన్నుకుని నియామక పత్రం



అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ వైద్యంపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి

## - జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:**
ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న జిల్లాలో ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉన్న వైద్య సేవలను అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పాల్వంచ వైద్య ఆరోగ్య శాఖ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడం అత్యంత కీలకమని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఈ నమ్మకాన్ని నిలబెట్టడం ప్రతి అధికారి, సిబ్బందిపై ఉన్న బాధ్యతగా తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 6 నుండి 11వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇతర జిల్లాలతో పోలిస్తే ఈ జిల్లాలో ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు ఉన్న నమ్మకం విశేషమని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు రాష్ట్ర స్థాయి అవార్డులను స్వీకరించేందుకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతికి వెళ్లినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయితో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో కూడా అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి తుకారాం రాథోడ్ మాట్లాడుతూ... జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా చేపడుతున్న వివిధ



కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు మరియు ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 43 మంది ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు దారా ప్రసాద్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ప్రసాద్ నాయక్, డాక్టర్ స్పందన, డాక్టర్ తేజస్వి, వైద్య శాఖ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా వర్క్ షాప్‌లో ఇంటర్ ఏరియా ఫస్ట్ ఎయిడ్ కాంపిటీషన్

## - పాల్గొన్న వర్క్ షాప్ ఉద్యోగులు...

**రుద్రంపూర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో మంగళవారం ఇంటర్ ఏరియా ఫస్ట్ ఎయిడ్ కాంపిటీషన్ 2025 నిర్వహించడం జరిగింది. ఫస్ట్ ఎయిడ్ కన్వీనర్ సి.ఆర్.బి ప్రసాదరావు, ఏ.ఎస్.ఓ.ఇల్లందు ఏరియా, కో కన్వీనర్ డాక్టర్ పి.శేషగిరిరావు, ఏరియా హాస్పిటల్ మణుగూరు ఏరియా, బి.నాగేశ్వరరావు, హెడ్ ఓవర్ మెన్, రెస్క్యూ స్టేషన్ కొత్తగూడెం ఏరియా, ముక్కపాటి వెంకటేశ్వర రావు, ఏ.ఎస్.ఓ కొత్తగూడెం ఏరియా, జె క్రిస్టఫర్ హెచ్ ఓ డి ఏరియా వర్క్ షాప్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, ఐ.అనిల్ కుమార్, సేఫ్టీ ఆఫీసర్ వి.కే.కోల్ మైన్స్, పాల్గొన్నారు. అనంతరం ఏరియా వర్క్ షాప్ ఫస్ట్ ఎయిడ్ హోల్డర్స్, ఉద్యోగులు ఇంటర్ ఏరియా ఫస్ట్ ఎయిడ్ కాంపిటీషన్ లో పాల్గొనడం జరిగింది. ఫస్ట్ ఎయిడ్ హోల్డర్స్, ఉద్యోగులు తోటి ఉద్యోగికీ కరెంట్ షాక్ తగిలినచో ఆ ఉద్యోగి ప్రాణాలు ఎలా కాపాడాలో డెమో ద్వారా చేసి చూపించడం జరిగింది. ముఖ్యంగా ఎలక్ట్రికల్ షాక్ తగిలినప్పుడు జాగ్రత్తలను డెమో ద్వారా చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ ఇంజనీర్స్ బి.శంకర్, టి.అనిల్, ఏ ఉపేందర్ బాబు, ఐఎన్టీయూసీ ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, ఏఐటీయూసీ, ఫిట్ కార్యదర్శి ఎం.మధు కృష్ణ, ఫస్ట్ ఎయిడ్ టీం హోల్డర్స్ కెప్టెన్ ఎమ్ అశోక్, శ్రీకాంత్ శర్మ, బత్తుల శ్రీనివాస్, ఎన్ వెంకటేశ్వరరావు, గరిగ హరీష్, ఫస్ట్ ఎయిడ్ రూమ్ ఇంచార్జ్ ఎస్కే కాజా పాషా, ఇతర ఫస్ట్ ఎయిడ్ హోల్డర్లు మరియు ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్లు డిఎల్ఆర్ కార్మికులు, తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# ఒడ్డుగూడెంలో డ్రైనేజ్ సమస్య..

## - వెంటనే స్పందించిన కార్పొరేటర్ నరేష్

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 07,ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని 45వ డివిజన్ ఒడ్డుగూడెంలో డ్రైనేజ్ జామ్ కావడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇండ్లలో వాడే మురుగునీరు రోడ్డుపైకి ప్రవహించి, తిరిగి నివాస గృహాల్లోకి చేరడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై స్థానికుల అభ్యర్థన మేరకు కార్పొరేటర్ నరేష్ వెంటనే స్పందించి, కాంట్రాక్టర్ కొండలుతో కలిసి మరమ్మత్తు పనులు చేపట్టించారు. డ్రైనేజ్ లైన్లను శుభ్రపరచడంతో పాటు, సమస్య మళ్లీ రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నరేష్



మాట్లాడుతూ, "డివిజన్‌లో ఎలాంటి సమస్య ఉన్నా ప్రజలు నా దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తాను. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటాను" అని పేర్కొన్నారు. స్థానికులు సమస్యపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నందుకు కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# జోరుగా పారిశుధ్య పనులు...

**రుద్రంపూర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:**



స్థానిక గౌతమ్‌పూర్ గ్రామపంచాయతీలో ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారు. మిలీనియం కాలనీలో ఉన్న చెత్త చెదారాన్ని తొలగిస్తూ, ప్రజలకు ఉపయోగపడే పారిశుధ్య పనులు నిర్వహించడం అభినందనీయం అని స్థానికులు చెప్తున్నారు. ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించిన ఉప సర్పంచ్ గంగారాం కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# ప్రభుత్వ వైద్యులకు రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రతిభ పురస్కారాలు

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 07,ప్రభాతవార్త:**
నిరుపేదలకు లక్షల రూపాయల విలువైన శస్త్రచికిత్సలు, వైద్య సేవలను ఉచితంగా అందజేస్తూ విశేష సేవలు అందిస్తున్న పాల్వంచ ప్రభుత్వ వైద్యశాల వైద్యులకు రాష్ట్రస్థాయి ప్రతిష్టాత్మక ఉత్తమ ప్రతిభ పురస్కారాలు లభించాయి. మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ శైలేష్ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అభినందనలు తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ, లక్షల రూపాయల విలువైన శస్త్రచికిత్సలను నిరుపేదలకు ఉచితంగా అందించడం ద్వారా ప్రభుత్వ వైద్యంపై సామాన్యుల్లో నమ్మకం మరింత పెరుగుతోందని అన్నారు. పేదవర్గాలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులోకి తీసుకురావడంలో వైద్యులు, సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఆసుపత్రి



అభివృద్ధికి కృషి చేస్తున్న డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, ఆర్ఎంఓ డాక్టర్ సోమరాజుదొరతో పాటు మొత్తం వైద్య సిబ్బందిని ఆయన అభినందించారు. పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో 100 పడకల ఏర్పాటు కోసం కృషి కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

# కెటిపియస్ - 7వ అధికారులను కలిసిన కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 07(ప్రభాతవార్త):**
పట్టణంలోని 4వ డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించేందుకు కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి ౹ ్ర, కెటిపియస్ -7వ స్టేజ్ సీఈ సూర్యనారాయణ, జేఎస్ కనకదుర్గ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల మెరుగుదలపై విస్తృతంగా చర్చించారు. స్థానిక సమస్యల పరిష్కారం, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమన్వయం కొనసాగించాలని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సర్దార్ సురేష్, రఘుపతి రాజు, ఏసోబు, జానకి ప్రసాద్, కన్నా, రమేష్, చెరుకు ఢిల్లీ సత్యరామ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## స్తంభద్రి ఆసుపత్రిలో విశ్రాంత పోలీసు అధికారులకు ఉచిత గుండె వైద్య శిబిరం

**ఖమ్మం వైద్య విభాగం, ఏప్రిల్ 7(ప్రభాతవార్త):** విశ్రాంత పోలీసు అధికారులకు ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. మంగళవారం ఖమ్మం నెహ్రు నగర్ లోని స్తంభాద్రి ఆసుపత్రిలో పోలీసు విశ్రాంత ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో గుండె సంబంధిత ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఉద్దేశించి ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ మాట్లాడుతూ... గుండె జబ్బులు ఉన్నవారు ఎండాకాలంలో జాగ్రత్తగా ఉండాలని, దాహం వేయకపోయినా తరచుగా నీరు, కొబ్బరినీరు, మజ్జిగ, నిమ్మరసం లాంటివి తాగాలని, శరీరాన్ని హైడ్రేటుగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎండ తీవ్రత సమయాల్లో బయటకు వెళ్లొద్దని తేలికపాటి సులభంగ జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలని, బయటకు వెళ్లే వారు తేలికపాటి వదులుగా ఉన్న కాటన్ దుస్తులు ధరించాలని, ఉదయం లేదా సాయంత్రం మాత్రమే వ్యాయామం చేయాలని, ఆల్కహాల్ కు, కాఫీ టీలకు దూరంగా ఉండాలని అన్నారు. తొలుత సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు



ఆర్. రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణలు డాక్టర్ పేర్ల హర్ష తేజకు కృతజ్ఞతలు తెలిపి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎస్సై మరియు ఏఎస్ఐలు వి. వెంకటేశ్వరరావు ఎండి ఇస్మాయిల్, బి ప్రభాకర్ రావు, ఎం ఆంథోనీ, కామేశ్వరరావు, రంగాచార్యులు, కృష్ణమూర్తి మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## త్రివేణిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** త్రివేణి ఉన్నత పాఠశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. ఆహారపు అలవాట్లు వాటి పర్యవసానాలు గురించి వివరిస్తూ పిల్లలు అంతా కూడా జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని మనం తీసుకునే కూరగాయలు కానీ పండ్లు గాని ఒకటికి రెండుసార్లు కడిగి వాడుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జంక్ ఫుడ్ కు దూరంగా ఉంటూ ఇంటి భోజనాన్ని తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలు వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు అలాగే పిల్లలు ఇకనుంచి జంక్ ఫుడ్ కు



దూరంగా ఉంటామని అందుబాటులో ఉండే పండ్లు కూరగాయలు, ఆకుకూరలు వాడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వాహనాల చోరీ...

- పనిచేయని సీసీ కెమెరాలు, పట్టించుకోని అధికారులు
- ఏజెన్సీ మార్చినందుకే ఈ దొంగతనాలా..?

**ఖమ్మం వైద్య విభాగం, ఏప్రిల్ 7(ప్రభాతవార్త):** ఖమ్మం నగరం నడిబొడ్డులో గల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ద్విచక్ర వాహనాలు చోరీకి గురవుతున్నాయి. వారం రోజుల క్రితం ద్విచక్ర వాహనాల ఏజెన్సీని మార్పు జరిగిన నాటి నుండి ఈ తంతు జరుగుతున్నట్లు భాదితిలు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రిలో సి సి కెమెరాలు లేకపోవడం, ఏజెన్సీ నిరక్ష్య వైఖరి దీనికి ప్రధాన కారణమని. ఇది ఇలావుంటే కేవలం ద్విచక్ర వాహనాలే కాకుండా ఆసుపత్రి ఉన్న ఇతర వస్తువులు దొంగతనాలకు గురౌతున్నాయా అని ప్రజలలో పలు అనుమానం వ్యక్త పరుస్తున్నారు. గతంలో స్థానిక మంత్రి తుమ్మల నాగేశ్వరావు, జిల్లా కలెక్టర్ ఆసుపత్రి మొత్తం సి సి కెమెరాలు ఉండాలని ఆదేశాలు జారీ చేసినప్పటికి ఇంతవరకు ఎటువంటి పనులు జరగక పోవడం ప్రజలలో అనుమానాలు కలుగుతున్నాయి. అనారోగ్య కారణాలవల్ల వివిధ ప్రాంతాల నుండి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి వాహనాలుద్వారా వచ్చేవారికి దొంగలు చుక్కలు చూపిస్తున్నారు. రోగి సహాయకులు, రోగిని చూసేందుకు వచ్చిన బంధువులు వారి వాహనాలను ఆస్పత్రి ఆవరణలో పార్కింగ్ చేస్తుంటారు. రోగులు వారి బాధల్లో వారు ఉంటే ఇదే అదునుగా భావించి కొందరు దొంగలు రెక్కీ నిర్వహించి హ్యాండిల్ లాక్ వేసినప్పటికీ. బైక్ లను దొంగిలించడం పరిపాటిగా మారింది. గతంలో సైతం బైకులు పోయిన ఘటనలు ఉన్నప్పటికీ ఇటు వైద్యాధికారులు, అటు పోలీసు అధికారులు ఎలాంటి భద్రత చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆసుపత్రి ఆవరణలో ఎం సి హెచ్ నుండి మార్చురీ వరకు సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ కేవలం కెమెరాలు చూసేందుకు తప్ప ఎక్కడ పనిచేయకపోవడం తో ఇదంతా కూడా ఆసుపత్రి వర్గాలకు సంబంధించి చోరీలు జరుగుతున్నాయనే ఆరోపణలు లేకపోలేదు. ఎందుకంటే ఆసుపత్రి ఆవరణలో ఎక్కడ సీసీ కెమెరాలు పనిచేయడం లేదనే విషయం ఆసుపత్రి వర్గాలకు తప్ప మరెవరికి తెలిసే విషయం లేదు. గతంలో వికలాంగులు టోకెన్ ఇచ్చి వాహనాలను సరైన క్రమంలో పెడుతూ ఆసుపత్రికి వచ్చే వారికి ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చేసేవారు, కానీ రెండు రోజుల క్రితం వాహనాల పార్కింగ్ ను ఓ కాంట్రాక్టర్ లీజు తీసుకొని నడిపిస్తున్న క్రమంలో సోమవారం ఒక్కరోజే మూడు ద్విచక్ర వాహనాలు చోరీకి గురవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆసుపత్రిలో పనిచేసే ఉద్యోగులు, జర్నలిస్టుల వాహనాలకే దిక్కు లేకుంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో పని చేపిస్తూ చేస్తూ అవార్డులు అందుకుంటున్న అధికారులు అనారోగ్య కారణాలతో ఆసుపత్రికి వస్తున్న సామాన్యుల వాహనాలకు భద్రత లేకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటే జంకుతున్నారు. అసలే అనారోగ్యాలు ఆపై వాహనాలు చోరీకి గురవడంతో ఇక ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో సామాన్యులు అల్లాడుతున్నారు. ఇప్పటికైనా అటు పోలీస్ యంత్రాంగం, ఆసుపత్రి వర్గాలు సరైన చర్యలు చేపట్టి సామాన్యుల వాహనాలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## రైతు వ్యతిరేక ప్రభుత్వంగా "ప్రజా ప్రభుత్వం"..

- పంటల కొనుగోలులో కాంగ్రెస్ వైఫల్యంపై బీఆర్ఎస్ ధ్వజం..
- ధాన్యం క్వింటాకు రూ.600, మొక్కజొన్నకు రూ.900 నష్టపోతున్న రైతు
- 40 కోతలు పూర్తయినా తెరవని కొనుగోలు కేంద్రాలు
- 1000 ఎకరాలు సాగైన ప్రతి గ్రామంలో మొక్కజొన్న కేంద్రం ఏర్పాటు చేయాలి
- హరీష్ రావు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం
- మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, బీఆర్ఎస్ నేత లింగాల కమల్ రాజు



**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల పూర్తిగా నిరక్ష్య వైఖరి అవలంబిస్తోందని, పంటల కొనుగోలులో విఫలమై రైతులను నట్టేట ముంచుతోందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తీవ్రంగా విమర్శించారు. మంగళవారం తెలంగాణ భవన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం, ఖమ్మంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, "గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో పంట చేతికి రాకముందే కొనుగోలు కేంద్రాలు, బస్తాలు, నిధులు సిద్ధంగా ఉండేవని, కానీ నేడు మార్చి 15 నాటికే కేంద్రాలు తెరవాలని ఉన్నా, ఏప్రిల్ వచ్చినా కొనుగోలు ప్రక్రియ మొక్కుబడిగా సాగుతోందని సండ్ర మండిపడ్డారు. వరికి మద్దతు ధర రూ. 2,389 ఉంటే, కేంద్రాలు లేక రైతులు బయట రూ. 1,800 కే అమ్ముకుంటున్నారు. అంటే క్వింటాకు రూ. 600 నష్టం వాటిల్లుతోంది. మొక్కజొన్నకు రూ. 2,400 మద్దతు ధర ఉండగా రూ. 1,500 కే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల రైతు క్వింటాకు రూ. 900 నష్టపోతున్నాడని అన్నారు. స్థానిక ధాన్యాన్ని కొనేందుకు మిల్లర్లు సిండికేట్ అయ్యారని, సత్తుపల్లి వంటి ప్రాంతాలకు నెల్లూరు నుండి ధాన్యం వస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవట్లేదని ఆరోపించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన రూ. 500 బోనస్ ఊసేలేదని, ఇప్పటికే 40 శాతం ధాన్యం ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకున్నాక ప్రభుత్వం ఎవరికి బోనస్ ఇస్తుందని ప్రశ్నించారు. రైతు భరోసా, రైతు బీమాను ఈ ప్రభుత్వం ఎత్తేసిందని విమర్శించారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ, "పారిశ్రామికాభివృద్ధి పేరుతో రైతుల భూములు లాక్కుంటున్నారని, దీనిని అడ్డుకోవడానికి వెళ్తున్న మాజీ మంత్రి హరీష్ రావును అక్రమంగా అరెస్టు చేయడాన్ని లింగాల కమల్ రాజు తీవ్రంగా ఖండించారు. చింతకాని మండలంలో ఒక గ్రామంలోనే 50 వేల క్వింటాళ్ల దిగుబడి వస్తుంటే, ప్రభుత్వం కేవలం 22 వేల బస్తాలు మాత్రమే సరఫరా చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతులు రోడ్లపై పంటను ఆరబెట్టుకుని వర్షానికి తడిసిపోతుంటే జిల్లా మంత్రులు ఎందుకు సమీక్ష చేయడం లేదని ప్రశ్నించారు.



పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తామన్న హామీని ఐదేళ్లలో ఎప్పుడో అమలు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు.

1000 ఎకరాలకు పైగా సాగైన ప్రతి గ్రామంలో తక్షణమే మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, అవసరమైన గన్నీ బ్యాగులు, లారీలు, సిబ్బందిని వెంటనే కేటాయించాలని, మద్దతు ధరతో పాటు ప్రకటించిన రూ. 500 బోనస్‌ను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతాంగంతో కలిసి అన్ని మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పిలుపు మేరకు పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, వాచేపల్లి లక్ష్మారెడ్డి, కనగాల వెంకట్రావు, ఉద్యమకారులు పగడాల నరేందర్, నాయకులు మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, ముత్యాల వెంకటప్పారావు, మంకెన్ రమేష్, బొడ్డు వెంకట రామారావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా జనరల్ ఆసుపత్రికి పురస్కారం

**ఖమ్మం వైద్య విభాగం, (ప్రభాతవార్త):** ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జనరల్ అసువత్రికి ఉత్తమ పురస్కారం దక్కింది. హైదరాబాద్ రవీంద్ర భారతి లో ప్రగతి పాలనా ప్రజా పాలానా కార్యక్రమం లో భాగంగా మంగళవారం దినోత్సవం సందర్భంగా ఉత్తమ వైద్య సేవలు అందించినందుకు తెలంగాణ రాష్ట్ర ఆర్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సువరిడెంటెండెంట్ డాక్టర్ డి. నరేందర్ బెస్ట్ అవార్డును దక్కించుకున్నారు.



# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామోత్సవ్ కార్యక్రమం

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఏప్రిల్ 07:**

అశ్వాపురం మండలంలో మండలంలోని వలస ఆదివాసీ(గొత్తి కోయ)గ్రామమైన గుండ్లమడుగు గ్రామంలో అశ్వాపురం పోలీస్ శాఖ సిఐ జి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో మంగళవారం ఉదయం గ్రామోత్సవ్ సమావేశం నిర్వహించారు. గొత్తి కోయలలో బాగా చదువుకొని జీవితంలో ప్రయోజకులైన వ్యక్తులతో వీరికి కౌన్సిలింగ్ ఇప్పించారు. గొత్తి కోయలలో విద్య పట్ల ఆసక్తి మరియు మావోయిస్టు తీవ్రవాదం పట్ల దూరంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని సి ఐ అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో




అశ్వాపురం ఎస్ ఐ రాజేష్ ,స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# క్రీడా మైదానం కోసం తహసీల్దార్‌కు వినతి పత్రం

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 07:**

అశ్వాపురం మండలంలోని తుర్రం వారి గూడెం గ్రామపంచాయతీలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని సర్పంచ్ కుంజ జాను ఆధ్వర్యంలో అశ్వాపురం తహశీల్దార్ సూర్య ప్రకాష్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా అశ్వాపురం తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టడంతో ఆయనను శాలువా తో ఘనంగా సన్మానించారు. గ్రామంలో యువతకు క్రీడలపై ఆసక్తి ఉన్నప్పటికీ సరైన మైదానం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని క్రీడా మైదానం ఏర్పాటు చేస్తే యువతలో ప్రతిభ వెలుగులోకి రావడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు. తహశీల్దార్ సమస్యను పరిశీలించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఉప సర్పంచ్ హర్ష నాయక్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# బాధితులకు తక్షణ సహాయం అందించాలి

**- జీవీకే గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆడిట్ అధికారి కిషోర్**

**పినపాక,ప్రభాతవార్త,ఏప్రిల్ 07:**



మండల పరిధిలోని జానంపేట గ్రామానికి సేవలందిస్తున్న 108 అంబులెన్సు వాహనన్ని జీవీకే గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆడిట్ అధికారి కిషోర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వాహనంలో పరికరాలు,మందుల లభ్యత,ఆక్సిజన్ నిల్వలను పరిశీలించారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండి గోల్డెన్ అవర్లో బాధితులను ఆసుపత్రులకు చేర్చాలని సూచించారు. తనిఖీలో భద్రాచలం డివిజన్ ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ మనోహర్ ఏంటీ ఇ ఎమ్ టీ రమ్యక్రిష్ణ,పైలట్ తేజ పాల్గొన్నారు.

# బిటిపిఎస్ నిధులను గ్రామ అభివృద్ధికి కేటాయించాలి

**- సర్పంచ్ అనిత**

**పినపాక, ప్రభాతవార్త ,ఏప్రిల్ 07:**

మండల పరిధిలోని సీతారాంపురం గ్రామపంచాయతీలో స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు బిటిపిఎస్ నిధులను కేటాయించాలని గ్రామ సర్పంచ్ అనిత అధికారులను కోరారు. మణుగూరులోని బిటిపిఎస్ సీఈ కార్యాలయంలో సీఈ బీచన్నను సర్పంచ్ అనిత మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామంలో రహదారులు, డ్రైనేజీ,పాఠశాలలో మౌలిక వసతులు వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని సర్పంచ్ వివరించారు. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో తక్షణ చర్యలు తీసుకొని అవసరమైన నిధులను మంజూరు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సీఈ బీచ్చన్న స్పందించి సమస్యలను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# మూడు లక్షల రూపాయల ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే పాయం

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 07:**



మల్లెలమడుగు గ్రామపంచాయతీ కి చెందిన బొడ్డుపల్లి అనసూయమ్మ అనారోగ్య కారణంగా వైద్యులను సంప్రదించటంతో వైద్యులు వారికి మోకాలి శస్త్ర చికిత్స చేయాలని ,అట్టి చికిత్స కొరకు సుమారు మూడు లక్షలు రూపాయలు ఖర్చు అవుతాయని డాక్టర్లు చెప్పినారు. వారిది నిరుపేద కుటుంబం కావటంతో ఇట్టి విషయాన్ని వారి కుటుంబసభ్యులు గ్రామ పంచాయతీ సర్పంచ్ మచ్చా నరసింహారావు సంప్రదించగా వారు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలియచేశారు. తక్షణమే వారు స్పందించి అనసూయమ్మ శస్త్రచికిత్స నిమిత్తం 3 లక్షల రూపాయలు ఎల్ఓసి మంజూరు చేపించి మంగళవారం మణుగూరు క్యాంపు కార్యాలయంలో మల్లెలమడుగు సర్పంచ్ కు అందచేశారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాను క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటానని,ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకొని వస్తె త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తానని తెలిపారు. సమస్యను శాసనసభ్యుల దృష్టికి తీసుకొని వెళ్లి ఎల్ఓసి అందించిన సర్పంచ్ కు అనసూయమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# మండలంలో పర్యటించిన డిపిఓ సుధీర్ కుమార్

**పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 07:**

జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) సుధీర్ కుమార్ మంగళవారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని ఇ బయ్యారం, భూపాలపట్నం, సీతంపేట గ్రామపంచాయతీలను అయన పరిశీలించారు. గ్రామాలలో పారిశుధ్యం, తాగునీరు,డ్రైనేజీ వ్యవస్థ,గ్రామాభివృద్ధి పనుల పురోగతిపై ఎంపీడీవో వెంకటేశ్వరరావు తో ఆయన సమీక్షి ంచారు. పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందితో మాట్లాడి ప్రభుత్వ పథకాల అమలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రజలకు అందుతున్న సేవలు మెరుగుపర్చాలని, ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని అధికారులకు సూచించారు. గ్రామాభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు మౌలిక వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని డిపిఓ ఆదేశించారు. అనంతరం ఇ బయ్యారం గ్రామపంచాయతీ నుంచి అందిన గ్రీవెన్స్ సమస్యపై బాధితులతో స్వయంగా అయన మాట్లాడారు. ఇ బయ్యారంలో బేకరీ విషయంలో జరిగిన ఘటన విషయంపై



ఫిర్యాదుదారులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఇ బయ్యారం సర్పంచ్ వాగబోయిన చంద్రరావు, భూపాలపట్నం సర్పంచ్ స్వప్న,సీతంపేట సర్పంచ్ శివ శంకర్, ఉప సర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి,నిట్ట శిరీష, కార్యదర్శిలు సంధ్య, చంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 23, 24, 25 తేదీల్లో రైతు సంఘం రాష్ట్ర మహాసభలు

**– తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 07:**

ఈ నెల 23, 24, 25 తేదీలలో కొత్తగూడెం పట్టణంలో జరుగుతున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ కోరారు ఆయన మంగళవారం మణుగూరులో స్థానిక శ్రామిక భవన్లో జరిగిన తెలంగాణ రైతు సంఘం మండల మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ప్రధానంగా సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లా వ్యవసాయ భూములకు సాగునీరు అందించాలని అందుకు ఒకే దఫాలో నిర్మాణం పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశార. లింకు కెనాల్స్, బ్రాంచ్ కెనాల్స్ కొరకు భూసేకరణ చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన తెలిపారు. పినపాక, కరకగూడెం ప్రాంతంలో పులుసు బొంత ప్రాజెక్టు నిర్మిస్తే సుమారు 20 వేలు ఎకరాలు సాగులోకి రావడానికి అవకాశం ఉంటుందని సీతారామ ప్రాజెక్టు నుండి గతంలో సర్వే చేసిన దాని ప్రకారం పులుసు బొంత కు అనుసంధానం చేయాలని ఆయన కోరారు. మూడవ రాష్ట్ర మహాసభల్లో కూలంకషంగా చర్చించి రైతాంగ



ఉద్యమాల్ని బలోపేతం చేయడానికి కార్యచరణ రూపొందించడానికి అందుకు కావలసిన తీర్మానాలు రూపకల్పనకు ఈ మహాసభలను వేదిక ఏర్పాటుచేసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ ముఖ్యమైన మహాసభల జయప్రదానికి జిల్లాలో ఉన్న రైతాంగం సహకరించి జయప్రదం చేయాలని ఆయన రైతు సోదరులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా కమిటీ సత్రపల్లి సాంబశివరావు, కేవీపీఎస్ నాయకులు కొడిశాల రాములు, పిట్టల నాగమణి, దామల్ల లెనిన్ బాబు, బొల్లం రాజు , సంకినేని వెంకట్రావు, ఉప్పతల నరసింహారావు, పల్లపు నాగేశ్వరరావు, సున్నం మల్లేష్ రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన తహశీల్దార్లు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 07:**



నూతనంగా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన అశ్వాపురం తహశీల్దార్ జి. సూర్య ప్రకాష్, పినపాక తహశీల్దార్ జి. శ్రీనివాస్ రెడ్డి లు మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా తమ తమ మండలాల అభివృద్ధికి , ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం ప్రభుత్వం కట్టుబాటు

**- సీఎం సహాయనిధి వరంగా మారింది**

**- 103 మందికి రూ. 33.16 లక్షల సియంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ**

ఇల్లందు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:






రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. మంగళవారం ఇల్లందులోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 103 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలోని పేదలకు సీఎం సహాయనిధి ఒక వరంగా మారిందని తెలిపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదలకు చికిత్స ఖర్చుల కోసం ఈ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్‌ఎఫ్ పంపిణీలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా చెక్కుల పంపిణీ నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో 26 మంది, మండలంలో 77 మంది లబ్ధిదారులకు కలిపి మొత్తం రూ. 33,16,500 విలువైన చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రభుత్వం క్రమంగా అమలు చేస్తోందని చెప్పారు. బీఆర్‌ఎస్ పార్టీ ప్రభుత్వం మీద చేస్తున్న ఆరోపణలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని, పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం ఉందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కిరణ్ మిత్ర డానియల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో గ్రామోత్సవం కార్యక్రమం

టేకులపల్లి ఏప్రిల్ 7 ప్రభాతవార్త:




టేకులపల్లి మండలం చింతోని చేలక గ్రామంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాలతో ఇల్లందు డిఎస్పి బోదు పోలీసులు ఆధ్వర్యంలో గ్రామోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత చదువులు చదువుకుని పై స్థాయికి ఎదిగి గ్రామంలో మార్గదర్శకంగా నిలవాలని అన్నారు గ్రామంలో ఉద్యోగం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న నాగారం గుత్తి కోయ గ్రామం లో మాధవి సునీత కుంజ లక్ష్మి అనే మహిళలకు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో బోదు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి చింతోని చేలక గ్రామ సర్పంచ్ సెక్రెటరీ మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# 21 ఏరియాకు న్యాయం చేసే వరకు కదిలేదే లేదు



**ఇల్లందు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** జెకె 5 ఓసిలో 21 ఏరియా నిర్వాసితులకు సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం న్యాయం చేసే వరకు కదిలేదే లేదని సర్పంచులు, అఖిలపక్ష నాయకులు మంగళవారం ఇల్లందు తహసిల్దార్ కు వినతి పత్రం అందజజేశారు. ఈ సందర్భంగా సర్పంచులు చాందావత్ రమేష్ బాబు, దనసరి స్రవంతి, అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ విజయలక్ష్మి నగర్, తిలక్ నగర్ గ్రామ పంచాయితీల పరిధిలోని ఓసీ నిర్వాసిత ప్రాంతాన్ని ఖాళీ చేయాలని సింగరేణి అధికారులు ప్రజలకు చెప్పటంతో ప్రజలు భయాందోళనలో బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి యాజమాన్యం ఇలాంటి చర్యలను ఆపాలని కోరారు. సింగరేణి యాజమాన్యం ఎలాంటి సమాచారం, ఎలాంటి నిర్ణయం చేయకుండా ఇల్లు ఖాళీ చేయమని ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం సరైంది కాదన్నారు. ఏదైనా ప్రభుత్వ అనుమతితో పూర్తి స్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని లేని పక్షంలో ఎలాంటి ప్రతిఘటన పోరాటం చేయడానికి సిద్ధంగా ఉంటామని, ప్రజలకు న్యాయం చేసే విధంగా మా కార్యాచరణ ఉంటుందని, తర్వాత జరిగే పరిణామాలకు సింగరేణి సంస్థ బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై పూర్తిస్థాయి నివేదిక అందించాలని సమగ్ర విచారణ జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, అబ్దుల్ నభి, మంచాల వెంకటేశ్వర్లు, తాండ్ర నాగరాజు, క్లింట్ రోచ్, తేజవత్ లాలు, ఎట్టి హరికృష్ణ, వడ్ల శ్రీను, ధనసరి రాజు, బానోత్ హరిసింగ్, గాడేపల్లి భాస్కర్, సదారం చిన్నారి, మొగిలి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**- అఖిలభారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) డిమాండ్**

**- దళారులు క్వింటాకు రూ.1800 కొనుగోలు**

**- కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రైవేట్ వ్యాపారస్తుల నుంచి రైతులను ఆదుకోవాలి**

గుండాల ఏప్రిల్ 7 ప్రభాతవార్త:




మండలంలో మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) నాయకులు గుండాల సర్పంచ్ కొమరం సీతారాములు, గడ్డం లాలయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం 202526సం"మద్దతు ధర క్వింటాలుకు 2400 రూ ఉండగా ప్రవేట్ వ్యాపారస్తులు 1800 రూపాయలకే కొంటున్నారని, యాసంగి సీజన్లు అనేక కష్టాలు పడుతూ మొక్కజొన్న పంటను పండిస్తే రైతులకు కనీసం పెట్టుబడి కూడా రావట్లేదని వాపోయారు. ప్రభుత్వం మార్క్ ఫేడ్ ద్వారా కొనుగోలు చేస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారస్తులను ఆశ్రయించాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా మండల తహసిల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ శాఖ అధికారి స్పందించి మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీఅఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు యాసారపు వెంకన్న, పర్శిక రవి, ఈసం కృష్ణన్న, కల్తి మల్లన్న, మానాల ఉపేందర్, పాయం ఎల్లన్న, బానోతు లాలు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# మా ఆశ్రమకు గూడు ఏర్పాటు చేయడం...

**- అనాథలకు, వృద్ధులకు చేయూత నివ్వండి**

**- ప్రభుత్వానికి సింగరేణికి నిర్వాహకుడు ముజాహిదీ వేడుకోలు**

ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:



గత కొన్ని సంవత్సరాలుగా పట్నంలోని స్టేషన్ బస్తి, సీఎస్పీ బస్తీల నడుమ షాజన్ పేరిట అనాధ వృద్ధుల, వికలాంగుల ఆశ్రమాన్ని వికలాంగుడైన ముజాహిద్ అలియాస్ ఆటో సాజన్ నడిపిస్తున్నాడు. పట్టణంలో ఎక్కడ అనాధ వృద్ధులు, వికలాంగులు కనిపించిన వారి ఆక్కున చేర్చుకొని తక్షణ సహాయంగా వారికి ఏం చేయాలో చేయటంతో పాటు తాను నెలకొల్పిన ఆశ్రమానికి తీసుకువచ్చి సేవలందిస్తున్నారు. ఆశ్రమంలో అనాధ వృద్ధులు వికలాంగులకు మూడు పూటల భోజనం ఇతర సదుపాయాలను కల్పిస్తున్నారు. తన సొంత ఖర్చులతో ఇంటిని అద్దెకు తీసుకొని సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం. దీంతోపాటు పట్టణంలో బీదవారికి బట్టలు భోజనాలు అందించడంతోపాటు పట్టణంలోని ప్రధాన రహదారుల పై ఏర్పడిన గుంతలను పూడ్చడం, తాను నడిపిస్తున్న ఆటోలో వృద్ధులకు గర్భిణి లకు ఉచిత ప్రయాణాన్ని అందించడం వంటి సేవా కార్యక్రమాలు చేయడం ముజాహిద్ మానవీయ కోణానికి నిదర్శనం.

**- మా ఆశ్రమానికి గూడు ఏర్పాటు చేయండి....**

స్టేషన్ బస్తీలో అద్దెకు తీసుకొని నడిపిస్తున్న అనాధాశ్రమానికి శాశ్వత భవనం కావాలని నిర్వాహకులను ముజాహిద్ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న భవనం అద్దె భవనం అని ఇక్కడ వృద్ధులు అనాధలు పెరగటంతో భవన యజమాని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాడని వీరిని ఇప్పటికిప్పుడు మరో ప్రాంతానికి తరలించి సేవలందించడం ఇబ్బందికరంగా ఉందని వాపోయారు. ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవ చూపి ఇల్లందు సింగరేణి సంస్థలు ఖాళీగా ఉన్న ఒక క్వార్టర్ ని ఈ అనాధాశ్రమానికి కేటాయించి చేయూతనందించాలని వేడుకుంటున్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన నూతన తహసీల్దార్

ఇల్లందు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:



ఇల్లందు నూతన తహసీల్దార్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సూర్యనారాయణ మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేశారు. మండలంలో నెలకొన్న రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# బిల్లుడుతండా గ్రామంలో నూతన రేషన్ షాప్ ప్రారంభం

**టేకులపల్లి ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** టేకులపల్లి మండలం బిల్లుడు తండా గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాపును ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా అందిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

దమ్మపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. ఈనెల 23న కొత్తగూడెంలో జరుగు రైతు సంఘ 3వ మహాసభల



విజయవంతం కొరకు సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నెమలిపేట, అర్బన్ కాలనీలలో ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకుంటూ మహాసభల విజయవంతానికై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ కోట్లాది మందికి అన్నం పెట్టే రైతన్న నేడు అనేక కష్టాల్లో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, రైతాంగ ఆత్మహత్యలకు కారణం పాలకులు అవలంబిస్తున్న వ్యవసాయ, రైతు వ్యతిరేక విధానాలు అని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ సర్కార్ రైతులకు ఇచ్చిన హామీలు రైతు భరోసా నిధులు కానీ, రుణమాఫీ కానీ, వడ్లకు సబ్సిడీ గానీ పూర్తిస్థాయిలో ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో అమలు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, రామకృష్ణ, ఈశ్వరమ్మ, సత్యవతి, విజయలక్ష్మి ్మ, యశోద, బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికను శుభ్రం చేపించిన సర్పంచ్

దమ్మపేట, ఏప్రిల్, 7 ప్రభాతవార్త:

దమ్మపేట పంచాయతీలోని హిందూ స్మశాన వాటికను మంగళవారం



శుభ్రం చేపించారు. స్మశాన వాటిక వద్ద ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, కంప చెట్లతో అక్కడికి వచ్చే వారికి అసౌకర్యంగా ఉండటంతో స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు గుర్తించి జేసిబితో స్మశాన వాటిక ఆవరణ చుట్టూ శుభ్ర పరిచారు. నీటి వసతి కొరకు చిన్నపాటి మరమ్మతులు చేపట్టారు. స్మశాన వాటికలోకి వచ్చే రోడ్డుకి ఇరువైపులా పిచ్చి చెట్లను తొలగించి శుభ్రం చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ముత్యాలమ్మ తల్లి ఆలయంలో సిఐ దంపతుల పూజలు

అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:

స్థానిక సిఐ నాగరాజు దంపతులు మంగళవారం మండల పరిధిలోని వినాయకపురం శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో పూజలు నిర్వహించారు. సిఐ దంపతుల పెళ్ళి రోజును పురస్కరించుకొని ఆలయంలో భక్తిశ్రద్ధలతో రుద్రీజుతిమంను పురోహితుల ఆధ్వర్యంలో నిర్వహించి అర్చకులు వేద ఆశీర్వచనాలు అందించారు.



## పేటలో పర్యటించిన జిల్లా కలెక్టర్ మైనార్టీ గురుకుల పాఠశాల సందర్శన వైద్యశాల తనిఖీ

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం మండల కేంద్రం అశ్వారావుపేటలో ఆకస్మిక పర్యటన చేశారు. ఈ క్రమంలో



పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల, ప్రభుత్వ వైద్యశాల, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మించు స్థలాన్ని పరిశీలించారు. ముందుగా మైనార్టీ గురుకులాన్ని ఆకస్మికంగా సందర్శించి తరగతి గదిలో విద్యార్థిని!!తో మాట్లాడారు. విద్యార్థినిలకు తయారు చేస్తున్న ఆహార పదార్థాలను, స్టోర్‌రూమ్‌ను పరిశీలించి సంత ప్తి వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి ల్యాబ్‌ను, మెడిసిన్స్‌ను పరిశీలించారు. పేటలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మించనున్న స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కిషోర్, మైనార్టీ స్కూల్ హెచఎం సంగీత, కమీషనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళను గృహ ప్రవేశాలకు సిద్ధం చేయించండి

### ఎంపిడిఓ, తహశీల్దార్ లబ్దిదారులకు విజ్ఞప్తి

తల్లాడ, ఏప్రిల్ 07, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ళను త్వరితగతిన పూర్తి చేయించి, గృహప్రవేశాలకు సిద్ధం చేయించాలని ఎంపిడిఓ ఏ. శ్రీధర్ రాజు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయితీ సర్పంచ్‌లు, కార్యదర్శులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ఏఈ



ఆషా లతో కలిసి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను త్వరితగతిన పూర్తి చేసి, గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని కోరారు. మండలానికి 318 గృహాలు స్లాబ్ లెవెల్‌కు వచ్చాయని, కొన్ని వివిధ దశల్లో ఉన్నాయని వాటిని సాధ్యమైనంత త్వరలో పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని కోరారు. గ్రామాల్లో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు ఇళ్ళకు వెళ్ళి లబ్దిదారుడిని చైతన్యపరచి, త్వరితగతిన ఇళ్ళ నిర్మాణం పూర్తి చేస్తే ఈ నెలలో ప్రభుత్వం మరి కొంత మందికి గృహాలు మంజూరు చేసే అవకాశం ఉందని, మొదటి విడతలో మంజూరైన గృహాలన్నింటని పూర్తి చేస్తే సత్ఫలితాలు వస్తాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, కార్యదర్శి ఎన్‌యుఎంవి. కృష్ణారావు పాల్గొన్నారు.






## భారీ వృక్షం తొలగింపు

దమ్మపేట రూరల్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త :

అశ్వరావుపేట ఖమ్మం జాతీయ రహదారి గట్టు గూడెం గ్రామ శివారు



మలుపు వద్ద భారీ వృక్షాన్ని పోలీసులు ఆర్ అండ్ బి అధికారుల సహకారంతో మంగళవారం తొలగించారు. ఈ ప్రదేశంలో ఎక్కువగా ప్రమాదాలు జరిగి ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రమాదాలు నివారించడానికి ప్రయాణికుల సౌకర్యార్థం భారీ వృక్షం తొలగించారు. మరో వారం రోజుల్లో ఆర్ అండ్ బి వారి సహకారంతో గట్టు గూడెం నుండి మందలపల్లి వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న పొదలను తొలగించి ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

## స్మశాన వాటిక పరిసరాలు పరిశుభ్రం

దమ్మపేట రూరల్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని హిందూ స్మశాన వాటికలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేయించారు. గత కొంతకాలం నుంచి స్మశాన వాటికలో పిచ్చి చెట్లు పెరగడం స్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహించి ప్రదేశం గోతులతో పాడైపోయిన ప్రాంతాన్ని దగ్గరుండి మరమ్మతులు చేయించి స్మశాన వాటికలోని పిచ్చి మొక్కలను తొలగించారు. ఎప్పటినుంచో ఉన్న ఈ సమస్యను పరిష్కరించడంతో గ్రామ ప్రజలు వర్షం వ్యక్తం చేశారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ఎంపీ కి వినతి

### మండల యువజన కాంగ్రెస్ నేత

కారేపల్లి ఏప్రిల్ 7ప్రభాతవార్త

స్థానిక రైతులు సాగు భూమిలో వ్యవసాయ పనులు కోసం రైల్వే ట్రాక్ దాటాల్సి న పరిస్థితి ఏర్పడిందని అయితే రైల్వే అధికారులు రైల్వే ట్రాక్ దాటేందుకు అనుమతి నిరాకరిస్తున్నారని రైల్వే అధికారులు తక్షణమే అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరుతూ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సాయం రఘురాం రెడ్డికి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గూగుల్ హచ్చు( హర్ష నాయక్) వినతి పత్రాన్ని అందజేశారు. ఎంపీ క్యాంప్ కార్యాల యంలో మంగళవారం ఎంపీ ని కలిసి మాట్లాడు తూసింగోంణి మండలం పరిధిలోని భాగ్యనగర్ తండా మరియు సమీపంలోని ఐదు తండాలకు చెందిన రైతులు,రైతు కూలీలు ప్రతిరోజూ వ్యవసాయ పనుల నిమిత్తం రైల్వే ట్రాక్ దాటి తమ పొలాలకు వెళ్లాల్సి న పరిస్థితి ఉందన్నారు .రైల్వే అధికారులు ట్రాక్ దాటేందుకు అనుమతి నిరాకరిస్తుండటంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు వినతులు సమర్పించినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.రైల్వే ట్రాక్‌ను అనుమతి లేకుండా దాటితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారని, దీంతో ప్రజల్లో భయం నెలకొన్నదన్నారు. ట్రాక్ ప్రక్కన జరుపుల బాలాజీ చేను సమీపంలోని రైల్వే స్తంభం నెంబర్ రేళీ/5/5 వద్ద అండర్ గ్రౌండ్ బ్రిడ్జి లేదా రైల్వే గేట్ ఏర్పాటు చేయించాలని ఎంపీ గ కోరినట్లు తెలిపారు.ఈ సమస్యను సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటానని ఎంపీ హామీ ఇచ్చినట్లు తెలిపారు.



## శ్రీనిధి నగదు స్వాహా చేసిన గ్రామదీపిక

### ఐకేపీ ఏపీ వో ఫిర్యాదు చేసిన గ్రూపు సభ్యులు

వైరా రూరల్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త



వైరా మండలం నారపనేనిపల్లి గ్రామంలో డ్వాక్రా గ్రూపు సభ్యుల శ్రీనిధి నగదును గ్రామ దీపిక బొల్లినేని హేమ స్వాహా చేసింది గ్రామంలో 12 గ్రూపులకు సంబంధించిన శ్రీనిధి నగదు బ్యాంకులో చెల్లించకుండా తను సొంతానికి వాడుకొని ఆరు లక్షల 79 వేల రూపాయలు నగదు స్వాహా చేసింది గ్రూప్ సభ్యులు నెల నెల కట్టిన డబ్బులు బ్యాంకుకు జమ చేయకపోవడంతో అనుమానం వచ్చిన గ్రూపు సభ్యులు గ్రామ దీపికను నిలదీయడంతో గ్రూప్ సభ్యులు కట్టిన నగదు తన కుటుంబ అవసరాలకు వాడుకున్నానని తిరిగి మరల చెల్లిస్తానని హామీ ఇచ్చింది నెలలు గడుస్తున్న అప్పు తీర్చాలని గ్రూప్ సభ్యులు ఒత్తిడి చేయడంతో సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఇంటి నుంచి వెళ్లిపోయిందని గ్రూప్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు దీంతో డ్వాక్రా గ్రూప్ సభ్యులందరూ ఐకెపి ఏపీవోకు ఫిర్యాదు చేశారు దీంతో ఐకెపి సిబ్బంది గ్రూప్ సభ్యులు శ్రీనిధి నగదు స్వాహా పై విచారణ చేపట్టారు గ్రామ దీపిక హేమపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని గ్రూప్ సభ్యులు డిమాండ్ చేశారు

## నెలాఖరులోపు 500 ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేయాలి

### పూరి గుడిసె లేని మండలంగా తీర్చిదిద్దాలి

### సమీక్షలో మాట్లాడుతున్న ఎంపీడీవో ఎంపీడీవో తాసిల్దార్

కారేపల్లి ఏప్రిల్ 7 ప్రభాతవార్త

పూరి గుడిసె లేని సింగరేణి మండలంగా తీర్చిదిద్దాలని ఈ నెలాఖరులోపు 500 కు పైగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలని



ఎంపీడీవో ఎం శ్రీనివాసరావు ఎమ్మార్వో వెంకటేశ్వరరావు లు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు జిపిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమండలంలోని 41 గ్రామపంచాయతీలలో పూరి గుడిసెలేని మండలం గా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులు, జి పి ఓ ల పై ఉందని, అన్నారు. మండలంలో పూర్తి స్థాయిలో సర్వే జరిపి ఇందిరమ్మ ఇళ్లు గా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు జిపిఓలు సంయుక్తంగా విచారణ నిర్వహించి పూరి గుడిసె గల లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. వారు గుర్తించిన ఇళ్లను ఎంపీడీవో ఎంఆర్ఓలు పరిశీలించి జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు . ఇటీవల ప్రభుత్వం సవరించిన నిబంధనల కనుగుణంగా స్లాబు పూర్తిచేసిన ఇళ్లకు ఫైనల్ బిల్లు చెల్లించవచ్చున్నారు. ఈ నెల చివరి కల్లా మండలంలో 500 పైగా ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయించాలని, వారి ఇంటి నిర్మాణ పనులు జరిపేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలో మరో 47 ఇండ్ల పనులు నిలిచిపోయాయని వాటిని పూర్తి చేయించేలా చూడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, హౌసింగ్ ఏఈ లు నాగేంద్రబాబు, స్వప్న పంచాయతీ కార్యదర్శులు, జి పి ఓ లు పాల్గొన్నారు.

## సాగు భూములకు సత్వరమే పట్టాలు ఇవ్వాలి

### రైతాంగాన్ని ఆదుకోవాలి జిల్లా కలెక్టర్ కు విన్నవించిన సిపిఎం రైతు సంఘం నాయకులు

కామేపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:

సిపిఎం రైతు సంఘం కామేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ను రైతు సంఘం జిల్లా ఉపాధ్య క్షులు,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ,డివిజన్ కమిటీ సభ్యులు బాదావత్ శ్రీను



కలిసి రైతుల సాగు భూముల కు పట్టాలిచ్చి ఆదుకోవాలని విన్నవించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల పరిధిలోని మద్దులపల్లి, ఊట్కూరు,కామే పల్లి,గోపాలపురం,జాస్తిపల్లి రెవెన్యూ పరి ధిలోని గ్రామాలకు సంబంధించిన రైతు లు అనేక ఏళ్లుగా సాగు చేస్తున్న భూము లకు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వ అధి కారులు నిరక్ష ్యం చేస్తున్నారని వాపోయా రు.కొంత మందికి 185,128,533సర్వే నెం బర్ లలో కొంత మందికి పట్టాలు చేసి మరి కొంత మందికి పట్టాలు చేయకుండా ఉండటం చాలా బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని సు మారు 200 ఎకరాల భూములకు పట్టా లు చేయాలని కోరారు.పట్టాలు కాక గిరిజ న,గిరిజన నేతర రైతులు నానా అవస్థ లు పడుతున్నారని అన్నారు.ఈ కార్యక్ర మంలో సిపిఎం మండల నాయకులు లావుడియా బావ్ సింగ్,రైతులు అజ్మీర రాందాస్,లావుడియా కిషన్, రాజు, ఉపేం దర్,రాము తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రంలో గ్రోత్ డ్రైవ్ ను పరిశీలించిన టేకుల తండా సర్పంచ్

కామేపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా కామేపల్లి మండలం టేకుల తండా అంగన్వాడి కేంద్రంలో మంగళవా రం నిర్వహించిన గ్రోత్ డ్రైవ్ ను స్థానిక సర్పంచ్ జరపల రెడ్డి, ఐసిడిఎస్ సూప ర్వైజర్ పి.లక్షీ ్మ పరిశీలించారు.ఐసిడిఎస్ సేవలను లబ్ధిదారులు వినియోగించుకో వాలని కోరారు.ఈ సందర్భంగా పిల్లల బరువులు,ఎత్తులు నమోదు చేయడం జరిగింది.ఎంఏఎం పిల్లలకు బాలమృతం ప్లస్సు పెట్టే విధానం,పిల్లల బరువు,ఎత్తు లు పెరుగుదల గురించి తల్లులకు వివ రించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు భారతి, కౌసల్య, వినోద తదితరు లు పాల్గొన్నారు.




## విజయ"లో అవిష్కార్ పోస్టర్ ఆవిష్కరణ

కొణిజర్ల ఏప్రిల్ 07 ప్రభాత వార్త :

విద్యార్థుల్లో సృజనాత్మక ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో స్థానిక విజయ ఇంజినీరింగ్ కాలేజీలో ఏప్రిల్ 10, 11 తేదీలలో నిర్వహించనున్న అవిష్కార్ 2కె26 వేడుకలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళ వారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరిగింది.కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పరుపల్లి ఉషాకిరణ్ కుమార్, వైస్ చైర్‌పర్సన్ పరుపల్లి




విజయలక్ష్మి ్మ కిరణ్ కుమార్ పాల్గొని అవిష్కార్ 2కే26 పోస్టర్‌ను సంయుక్తంగా ఆవిష్కరించారు.ఇందులో భాగంగా విద్యార్థులు నిర్వహించిన ఫ్లాష్‌మాబ్ ప్రదర్శనలు, టపాసుల సందడి, ఉత్సాహభరిత ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కళాశాల చైర్మన్ మాట్లాడుతూ,విద్యార్థుల ప్రతిభను వెలికితీసి, వారిలో సృజనాత్మకతను పెంపొందించి.. వారి ఉన్నత భవిష్యత్తుకు అవిష్కార్ 2కె26 వంటి వేడుకలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు.అనంతరం వైస్ చైర్మన్ మాట్లాడు తూ,విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కళాశాల ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, సాంకేతిక విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని, ఇట్టి కార్యక్రమాలు విద్యార్థులకు తమ నైపుణ్యాలు, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను ప్రదర్శించుకునే మంచి అవకాశమని తెలిపారు.కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్‌పర్సన్ పారుపల్లి విజయ లక్షి ్మ కిరణ్‌కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ వి. చిన్నయ్య , వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ అయేషా తరుణం , డీన్ డాక్టర్ డి. శ్రీనివాసరావు , ఏవో. డాక్టర్ ఫరీద్ బాబా, డాక్టర్ పి. హరి ప్రసాద్, వివిధ విభాగాల అధిప తులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




## కాణిపాకం విగ్నేశ్వర ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ బ్లాక్ మార్కెట్ దందా...

వైరా టౌన్ ఏప్రిల్ 7 (ప్రభాతవార్త)

వైరాలోని కాణిపాకం విఘ్నేశ్వర ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ అరాచకాలు రోజురోజుకు శృతిమించుతున్నాయి. ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా యుద్ధం కారణంగా ఏర్పడిన గ్యాస్ కొరతను ఈ ఏజెన్సీ సొమ్ము చేసుకుంటుందనే ఆరోపణలు వస్తున్నాయి. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 600 గ్యాస్ సిలిండర్లు వినియోగదారులకు డెలివరీ చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒక్కో గ్యాస్ సిలిండర్‌ను రూ.1500 నుంచి రూ.2500 వరకు బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్నట్లు సమాచారం. వైరా నియోజకవర్గానికి చెందిన ఓ ప్రముఖ ప్రజా ప్రతినిధి గ్యాస్ సిలిండర్ ను సైతం స్వాహా చేసినట్లు తెలుస్తోంది.సదరు ప్రజాప్రతినిధి గ్యాస్ సిలిండర్ ను డెలివరీ చేసినట్లు ఆన్ లైన్ లో పొందుపరిచారు. అయితే ఆ ప్రజాప్రతినిధికి మాత్రం గ్యాస్ సిలిండర్ ను డెలివరీ చేయలేదు. అదేవిధంగా స్నానాల లక్షి ్మపురం గ్రామానికి చెందిన మొక్కా తిరపతమ్మ గత నెల 23వ తేదీన గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేసింది. అయితే ఆమెకు ఈ రోజు వరకు గ్యాస్ సిలిండర్ అందించలేదు. మంగళవారం ఆమె గ్యాస్ సిలిండర్ కోసం వెళ్లగా ఈనెల 30వ తేదీన సిలిండర్ డెలివరీ చేసినట్లు ఆన్లైన్లో ఉందని అక్కడ సిబ్బంది పేర్కొనడం విశేషం. ఇలా సుమారు 600 గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్లో విక్రయించినట్లు తెలుస్తోంది.ఇప్పటికే ఈ విషయమై ఓ ప్రముఖ రాజకీయ పార్టీ నాయకులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీంతో సదరు గ్యాస్ కంపెనీ పై చర్యలకు రంగ సిద్ధం అయింది. అందిన సమాచారం ప్రకారం బుధవారం సదరు గ్యాస్ కంపెనీని సీజ్ చేసే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది. అయితే అధికారులు సీజ్ తోనే సరి పెడతారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సుమారు 600 గ్యాస్ సిలిండర్ల అవకతవకలపై విచారణ చేసి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా గృహాలకు డెలివరీ చేసే ఒక్కో గ్యాస్ సిలిండర్ కు వెయ్యి రూపాయలు, డెలివరీ చేసే బాయ్స్ 150 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు. అదేవిధంగా గ్యాస్ కంపెనీలో సిలిండర్లు తీసుకునే వినియోగదారులకు లైటర్, పైపు పేరుతో 1200 రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నారు. వినియోగదారులు లైటర్, పైపు వద్దని చెప్పినా వినకుండా వాటిని తీసుకుంటేనే సిలిండర్ ఇస్తామని తెగేసి చెబుతున్నారు. ఈ అక్రమాలపై జిల్లా కలెక్టర్ విచారణ నిర్వహించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్యాస్ వినియోగదారులు కోరుతున్నారు.వైరాలోని కాణిపాకం విఘ్నేశ్వర ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ అక్రమాలపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సురేష్ బాబు తెలిపారు. ఇప్పటికే పలువురు గ్యాస్ వినియోగదారులు మోఖికంగా ఫిర్యాదు చేశారు. అక్రమంగా డెలివరీ చేసిన గ్యాస్ సిలిండర్లు ఏమయ్యాయనే విషయమై కూడా పూర్తిస్థాయిలో విచారణ చేస్తాం. ఆ ఏజెన్సీ పై తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.



## కిష్టారం ఓసీలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**సత్తుపల్లి ఏప్రిల్ 7 ప్రభాతవార్త:**

సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని కిస్తారంఓసీలోవేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సింగరేణి యాజమాన్యం వారు కార్మిక సంక్షేమం భాగంగా వేసవి వేడి నుంచి ఉపశమనం పొందేటందుకు మజ్జిగ ప్యాకెట్లను కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ , మైన్ మేనేజర్ బుడగం రామకృష్ణ , లు మంగళవారం కార్మికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ కిషోర్ ఐ ఎన్ టి యు సి పిట్ సెక్రటరీ బాలాజీ ల పాల్గొనగా కార్మికులకు పంపిణీ చేయడం జరిగింది. అలాగే కిష్టారం ఓసీ నందు సింగరేణి యాజమాన్యం తరపున ఇంటర్



ఏరియా ఫస్ట్ ఎయిడ్ కాంపిటీషన్స్ ను నిర్వహించడం జరిగినది.

## రాష్ట్రస్థాయి ఉత్తమ పీహెచ్‌సిగా గంగారం ఎంపిక...

**- మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న డాక్టర్ అవినాష్..**

**సత్తుపల్లి ఏప్రిల్ 7 ప్రభాతవార్త:**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి మండలం గంగారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికిరాష్ట్రస్థాయిలో ఉత్తమ పి హెచ్ సి అవార్డు కు ఎంపికైంది.ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రామ నరసింహ ,ప్రిన్సిపల్ సెక్రటరీ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో, నేషనల్ ట్యూబర్క్యులోసిస్ ఎలిమినేషన్ ప్రోగ్రామ్ (ఎన్ టి ఈ పి) కింద రాష్ట్ర స్థాయి ఉత్తమ పీహెచ్‌సీ అవార్డు అందుకోవడం జరిగింది. ఈ అవార్డును రవీంద్ర భారతి లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రిన్సిపల్ సెక్రటరీ, హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ సుబ్బారావు (డిటిసిఓ) చేతులు మీదగా,సురేష్ (ఎస్ టి ఎస్ - టిబి) సమక్షంలో పీహెచ్సీ డాక్టర్ రామిశెట్టి




అవినాష్ స్వీకరించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు అందు కోవటం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ అవినాష్ అన్నారు.

## వార్డుల్లో ముమ్మరంగా స్పెషల్ డ్రైవ్ శానిటేషన్ పనులు...

**- పనులు పరిశీలించిన చైర్ పర్సన్ రెహనా కమల్ పాషా**

**సత్తుపల్లి ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో స్పెషల్ డ్రైవ్ కింద పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టారు.ప్రస్తుత వేసవి, రానున్న వర్షాకాలం దృష్టియా వార్డుల్లో ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలని



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు గాను మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహనా కమల్ పాషాప్రత్యేకచొరవతీసుకున్నారు. దీనిలో భాగంగా మంగళవారం పదో వార్డు జలగంనగర్, 16వ వార్డు మహాత్మా గాంధీ రోడ్డు, ప్రభుత్వ జలగం వెంగళరావు కళాశాలలో మురుగు కాలువలు క్లీనింగ్, చెత్త తొలగింపు, తదితర పారిశుద్ధ్యపనులనుప్రారంభించగా మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా స్వయంగా పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రం చేయటానికి వచ్చిన మున్సిపల్ కార్మికులకు ఆయా వార్డు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా చైర్పర్సన్ రెహనా కమల్ పాషా ప్రజలను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు జొన్నలగడ్డ శీను, భాస్కర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గోపి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి మాఫియాపై తహసిల్దార్ సీరియస్...

**- పోలీసు, రెవెన్యూ, సంయుక్తంగా నిఘా ముమ్మరం..**

**- వార్తకు స్పందన..**

**సత్తుపల్లి ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**




సత్తుపల్లి మండలంలో మట్టి మాఫియా అనుమతులు లేకుండా రోజురోజుకి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరు పట్ల ఇటీవల సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు మట్టి మాఫియా తవ్విన గుంటలో నీటిలో పడి మృత్యువాత గురైన సంఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం కలిగించింది. ఈ సంఘటనకి జిల్లా కలెక్టర్ సీరియస్ గా ఉన్నారు. మరల మట్టి మాఫియా చుట్టుపక్కల గ్రామాల్లోనిమట్టితోలకాలు ఎంచుకొనితమకార్యకలాపాలను ప్రారంభించారు. శనివారం మండలంలోని బేతుపల్లి రెవిన్యూ నారాయణపురం గ్రామ సమీప లో జెసిబి సహాయంతో టాక్టర్లను బెట్టి పెద్ద ఎత్తున తోలకాలు



జరుపుతున్నారని తాసిల్దార్ కు సమాచారం ఇవ్వటంతో స్పందించిన తహసిల్దార్ కుందూరు లక్ష్మి తమ సిబ్బంది జిపిఓలు నాగేశ్వరరావు , లక్ష్మయ్య లను పంపటంతో అట్టి జెసిబి అధికారులను లెక్కచేయకుండా అడ్డగించి వెళ్ళటంతో అప్రమత్తంగా ఉన్న ఆ ఇద్దరు జిపిఓ లు తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. ఈ విషయం అధికారులు తాసిల్దార్ కు వివరించడంతో అట్టి మట్టి మాఫియా పై పోలీసులకు సైతం ఫిర్యాదు చేసినట్లు తాసిల్దార్ తెలిపారు. వార్త దినపత్రికలో ఐదో తారీకు రెచ్చిపోయిన మట్టి మాఫియా అనే వార్త ప్రచురించడంతో వార్తకు స్పందించి కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఐఏఎస్ ఆదేశాల మేరకు సత్తుపల్లి తాసిల్దార్ కుందూర్ లక్ష్మి మట్టి మాఫియా ఆగడాలు చెక్ పెట్టేందుకు రెవిన్యూ, (జి పి ఓ లు) పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో రాత్రిల్లు గట్టి నిఘ ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ కుందూరు లక్ష్మి మంగళవారం ప్రభాతవార్తకు తెలిపారు. రాత్రిళ్ళు పోలీసు రెవెన్యూ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిఘపెట్టటం వల్ల మట్టి మాఫియా ఆగడాలను నియంత్రించొచ్చని ఆమె అన్నారు.

## దరఖాస్తు చేసిన ప్రతులను కార్యాలయంలో సమర్పించాలి: ఎంపీడీవో

**కల్లూరు, ఏప్రిల్ 07, ప్రభాతవార్త:** స్వయం ఉపాధి కొరకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తులు చేసిన వారందరూ ఆన్లైన్ హార్డ్ కాపీలను ఎంపీడీవో కార్యాలయంలో అందించాలని ఎంపీడీవో చంద్రశేఖర్ దరఖాస్తుదారులను కోరారు .రవాణా రంగం, ద్విచక్ర వాహనాలు, మూడు చక్రవాహనాలు, పశుసంవర్ధక శాఖ పథకం, పాడి గేదలు వ్యవసాయ పథకం, సౌర విద్యుత్ మోటార్ పంప్ సెట్, పలు రంగాలలో ఉపాధి కొరకు దరఖాస్తులు చేసుకున్న వారందరూ ఆన్లైన్ కాఫీ లను ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తుదారులందరూ అందించాలని ఎంపిడిఓ కోరారు. ఈ విషయాన్ని గమనించి వెంటనే ఆన్లైన్ ప్రజలను సమర్పించాలని దరఖాస్తుదారులను కోరారు. నిర్దిష్ట గడువు లోపు ప్రతులను సమర్పించని అభ్యర్థులు ఎస్సీ కార్పొరేషన్ యూనిట్లకు అనర్హులవుతారని ఎంపీడీవో పేర్కొన్నారు.




## ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం నిర్ధారణ...

**- కదిలిన రెవిన్యూ యంత్రాంగం..**

**- "వార్తకు స్పందన"**

**సత్తుపల్లి ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మండలం బేతుపల్లిరెవెన్యూ పరిధిలోని పాకల గూడెం పంచాయతీలో సత్యనారాయణపురంలో ఉన్నఏకైక వేనుకకుంట చెరువు సరిహద్దు రాష్ట్రానికి చెందిన చింతంపల్లి వాసులు నాటి తాసిల్దార్ కి లక్షల రూపాయలు గుమ్మరించి దొంగ పాస్ పుస్తకాలు పొంది సాగు చేసుకుంటున్నారని తెలంగాణ రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఈ పంచాయతీలో ఉన్న ఈ ఒక్కగాను ఒక్క చెరువు పూర్వీకులు సర్వే నెంబర్ 133 లో 34 ఎకరాల విస్తీర్ణంలో చెరువును నిర్మించి దాదాపు 100 ఎకరాల విస్తీర్ణానికి దీని ద్వారా సాగునీరు అందుతుంది. ఆంధ్రవాసులు కన్నేసి నాటి తాసిల్దార్ నీ ఆకట్టుకొని లక్షలాది రూపాయలు ముట్టజెప్పి దాదాపు 20 ఎకరాల చెరువు కి దొంగ పట్టాలు తీసుకొని భూమిని ఆక్రమించుకొని సాగు చేసుకుంటూ ఉండటంతో ఆయకట్టు రైతులకు నీరు లేక ఇబ్బంది పడుతున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సైతం రైతులు ఫిర్యాదు చేయడం జరిగింది. గత నెల 31 వ తారీఖున వార్త దినపత్రికలో తెలంగాణ చెరువుని కబ్జా చేసిన ఆంధ్ర వాసులు అనే శీర్షిక రావటంతో, స్పందించిన రెవిన్యూ అధికారులు మంగళవారం సత్యనారాయణపురం సమీపంలోని వెనుకకుంట చెరువును పరిశీలించారు. కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఐఏఎస్ ఆదేశాల మేరకు తాసిల్దార్ కుందూరు లక్ష్మి, ఆధ్వర్యంలో సర్వేర్లు నాగు, తిరుపతిరావు, జిపిఓ సత్యనారాయణ లు స్థానిక రైతులు సమక్షంలో చెరువును పరిశీలించారు. చెరువు పూర్తిగా ఎంత విస్తీర్ణంలో ఉంది అనే విషయాన్ని రెవిన్యూ, నీటిపారుదల, శాఖల



సంయుక్త ఆధ్వర్యంలో ఎంజాయ్మెంట్ సర్వే ప్రకారం సరిహద్దులు నిర్ణయించడం జరుగుతుందని తాసిల్దార్ కుందూరులక్ష్మి మంగళవారం ప్రభాత వార్త కు తెలిపారు. ఎంజాయ్ మెంట్ సర్వే కి చెరువు లోతట్టు ప్రాంతంలో ఆక్రమించుకుంటే అట్టి వారిపై పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ తెలిపారు.

## పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి స్టేట్ అవార్డు

**పెనుబల్లి, ఏప్రిల్ 07, ప్రభాతవార్త:**




ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైద్రాబాద్ రవీంద్ర భారతిలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికు స్టేట్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్. కిరణ్ కుమార్, డాక్టర్ బి. శివకృష్ణ లకు స్టేట్ అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ మినిస్టర్ దామోదర రాజ నరసింహ, హెల్త్ సెక్రటరి క్రిస్టినా చౌన్తు, కమీషనర్ టివివిపి డాక్టర్ అజయ్ కుమార్, ఖమ్మం డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల పర్యవేక్షణలో గ్యాస్ బండల పంపిణీ

### గ్యాస్ బండల కోసం నిరీక్షణ

### పోలీసుల పహారా నడుమ పంపిణీ

*నేలకొండపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:*

గ్యాస్ బండల పంపిణీ పక్రియ రోజు రోజుకు ఉద్రిక్తతంగా మారుతుంది. చివరకు పోలీసులు పహారా నడుమ గ్యాస్ బండలు పంపిణీ జరుగుతోంది. నేలకొండపల్లి మండల కేంద్రంలో గ్యాస్ బండలను మంగళవారం పంపిణీ ప్రక్రియ ను చేపట్టారు. కాగా ఏజెన్సీ వారికి కేవలం 60 గ్యాస్ బండలు మాత్రమే వచ్చాయి. బుకింగ్ చేసుకున్న వారు దాదాపు 200 మంది వినియోగదారులు చేరుకున్నారు. పంపిణీ ప్రక్రియకు ఇబ్బందిగా



మారటంతో వినియోగదారులు ఎండ తీవ్రతకు తట్టుకోలేక అగ్రహాం వ్యక్తం చేశారు. ఒక్కసారిగా ఏజెన్సీ కార్యాలయం లోకి చోరబడటంతో ఉద్రిక్తతంగా మారిం ది. ఆరుపులు, కేకలు, తోపులాట మధ్య పరిస్థితి గందరగోళంగా మారింది. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలంకు చేరుకుని వినియోగదారులను బయటకు పంపించారు. రోజుల తరబడి గ్యాస్ బండల కోసం వస్తున్నామని ఇంకెన్నాళ్లు తిరగాలని నిర్వహాకులు, పోలీసులతో వాగ్వివాదంకు దిగారు. పోలీసులు 60 బండలకు సంబంధించిన గ్యాస్ పుస్తకాలను తీసుకుని ఒక్కొక్కరిని పేర్లు పిలిచి వీరు మాత్రమే ఇక్కడ ఉండాలని మిగతా వారు అంతా వెళ్లాలని ఆదేశించారు. దీంతో వినియోగదారులు తాము ఇంకా ఎంత కాలం తిరగాలని వాదనకు దిగారు. ఏఎస్సై లతీఫ్ షరీఫ్ ఆందోళనకారులతో చర్చించి బుకింగ్ మేరకు సీరియల్ గా పంపిణీ జరుగుతుందని ఎవరూ ఆందోళన చెందవద్దని నచ్చజెప్పారు. పోలీసుల పహారా నడుమ గ్యాస్ బండలను పంపిణీ చేశారు. చాలా వరకు వినియోగదారులు అగ్రహాం వ్యక్తం చేశారు. బుకింగ్ చేసుకున్న వారికి వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

## 108 అంబులెన్స్ వాహనం పని తీరును పరిశీలన

*నేలకొండపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త*

నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ వద్ద ఉన్న 108 వాహనం అంబులెన్స్ వాహనంను మంగళవారం జీవీకే ఈఎంఆర్ ఐ గ్రీన్ హెల్త్ (జీవీకే



ఈయంఎస్ఐ) పనితీరును ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ నజీర్దున్ పరిశీలించారు. అంబులెన్స్ లో ఉన్న వాస్తవమైన పరికరాల పని తీరు, మందుల సంఖ్య, గడువు తేది, వాటి నిర్వహాణ రికార్డుల గురించి తనీఖీ చేశారు. 108 సర్వీస్ ల గురించి సమగ్ర వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సర్వీస్ కేంద్ర కార్యాలయం ఆడిటర్ ఫకీర్ దాసు, జిల్లా మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్, నేలకొండపల్లి టెక్నిషియన్ ఈయంటీ పుష్ప, పైలెట్ పాలడుగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన జీవన విధానాలను పాటించాలి

### ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి

### డాక్టర్ హారిక, డాక్టర్ రంజిత్ కుమార్

*కామేపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:*

ఆరోగ్యకరమైన జీవన విధానాలను ప్రతి ఒక్కరూ పాటించి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని డాక్టర్ కె.హారిక, డాక్టర్ రంజిత్ పిలుపునిచ్చారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవర ణంలో మంగళవారం వైద్య



సిబ్బంది,ఆ శా కార్యకర్తలు మానవహారం నిర్వహిం చారు.అనంతరం డాక్టర్ హారిక, డాక్టర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు.ఆరోగ్యంగా ఉండ టం ఎంతో అవసరం అన్నారు.పోషక వి లువలు కలిగిన నాణ్యమైన ఆహారం, సురక్షి తమైన మంచినీటిని తీసుకోవడం ద్వారా కీటక జానీత వ్యాధులకు దూరం గా ఉండవచ్చునని,వేళకు తినడం మం చిదని కోరారు.పర్యావరణాన్ని మనం సం రక్షి స్తే అది మనల్ని సంరకి స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ బి.కృష్ణ, హెచ్ ఈ ఓ కె.వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు నరేంద్ర నాయక్,ఎం.లక్ష్మి, వైద్య సిబ్బంది ఎం.శ్రీనివాస్, బి.శ్రీనివాస్, సౌజన్య,రిషి త, త్రివేణి, అనూష, నాగమణి, శివాని , తులసి, రేణుక, అరుణ, రమాదేవి, తిరు మలయ్య, శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్, స్టాఫ్ నర్స్ పుష్పలత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హరిచంద్రపురం డబుల్ బెడ్ రూమ్ కాలనీ వద్ద మంచినీటి బోరు నిర్మాణం

### వేసవిలో అందరికీ తాగునీరు ఆర్కే పురం సర్పంచ్ అజ్మీర ద్వాలి, ఉప సర్పంచ్ అజ్మీర బన్సీలాల్

*కామేపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలోని హరిచంద్రపురం డబుల్ బెడ్ రూమ్ ల కాలనీ వద్ద మం చినీటి బోరును మంగళవారం నిర్మించా రు.వేసవికాలం దృష్ట్యా కాలనీవాసులు, గ్రామస్తులు నీటి కోసం ఇబ్బందులు పడ కుండా ముందు జాగ్రత్త చర్యగా మంచినీ టి



బోరును నిర్మించడం జరిగిందని సర్పం చ్ అజ్మీర ద్వాలి, ఉప సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ తెలిపారు.బోరులో నీరు పుష్క లంగా పడ్డాయని తెలిపారు.వేసవిలో అందరికీ తాగునీరు అందించి ఆదుకోట మే తమ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు భాగం రంగారావు, ఆర్కె పురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సూదనపు కోటయ్య,అజ్మీర చిన్న నాయక్,స్థానికులు రాజేష్, రాంబాబు, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.కాలనీ వద్ద బోరు నిర్మించి వేసవిలో నీటిని అం దించేందుకు కృషి చేసిన సర్పంచ్ ద్వాలి,ఉప సర్పంచ్ బన్సీలాల్, పంచాయతీ పాలకవర్గ సభ్యులకు డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు, హరిచంద్రపురం, శ్రీరామ్ నగర్ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## పంచాయితీకి పన్ను చెల్లించనందున సంత నిలుపుదల

*కారేపల్లి ఏప్రిల్ 7 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన కారేపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గల పశువుల సంతకు సంబంధించి కొన్ని సంవత్సరాలుగా పంచాయతీకి పన్ను చెల్లించకపోవడంతో ఈ నెల 12వ తేదీన జరుగు సంతలను నిలుపుదల చేస్తున్నట్లు గ్రామపంచాయతీ ఒక ప్రకటనలో తెలిపారు.సింగరేణి గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర పశువుల సంత గత కొన్ని సంవత్సరాలుగా దేవదాయ శాఖ ఆధీనంలో నడుచుచున్నది. అయితే దేవదాయ శాఖ గ్రామపంచాయతీ కి 15!! పన్ను గత పదేళ్ల నుండి చెల్లించాల్సి ఉంది.ఈ విషయమై దేవాదాయ శాఖ వారికి నోటీసులు దారి చేసిన పట్టించుకోకపోవడంతో గ్రామపంచాయతీ పాలకవర్గం ఇటీవల కాలంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు . దేవాదాయ శాఖ గ్రామపంచాయతీకి పన్ను చెల్లించనందున 12వ తేదీ నుండి సంతలను పూర్తిగా నిలుపుదల చేస్తున్నట్లు గ్రామపంచాయతీ తెలిపారు.






## మజ్జిగ పంపిణీ ప్రారంభిస్తున్న ఎస్.బీ.ఐ మేనేజర్

*నేలకొండపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి లోని ఎస్.బీ.ఐ బ్యాంక్ వద్ద మంగళవారం భక్త రామదాసు



సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం మంచినీరు, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఆబ్యాంక్ మేనేజర్ వినోద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చ తిరుప తయ్య, కార్యదర్శి గెల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారి దండా రవీంద్ర బాబు, చలివేంద్రం క్యాంప్ చైర్మన్ బండారుపల్లి నాగేశ్వరరావు, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ మాజీ అధ్యక్షులు గెల్లా జగన్ మోహన్ రావు, ఏటుకూరి వెంకట రామారావు, వల్లంచెట్ల భాస్కరరావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, యలమద్ది లెనిన్, సభ్యులు కొడారు వెంకటాచారి,తెల్లగోర్ల లింగస్వామి, షేక్ ఖాసీం సాహెబ్, కందుల శ్రీనివాసరావు, కట్టెకోల చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం..

*కుసుమంచి , ఏప్రిల్ 7 (ప్రభాతవార్త) :*

జీళ్ళచెరువులో నూతనంగా ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఖమ్మం జిల్లా ఎంపీ రఘురాం రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు సరైన ధర లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మధ్యవర్తుల బాధలు లేకుండా రైతులకు నేరుగా లాభం చేకూరే విధంగా ఈ కేంద్రం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కొనుగోలు కేంద్రం ద్వారా జీళ్ళచెరువు పరిసర ప్రాంతాల రైతులకు ఎంతో మేలు కలుగుతుందని, వారి ఆర్థిక స్థితి మెరుగుపడేందుకు ఇది ఒక కీలక అడుగని అన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ఐత గాని వెంకటరమణనాగేశ్వరరావు, మునిగేపల్లి సర్పంచ్ గంగా స్రవంతి రవి, చేగొమ్మ సొసైటీ సీఈఓ రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, గుడి చైర్మన్ లక్ష్మీ మ్రనారాయణ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హాఫీసుద్దీన్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు మంకెన వాసు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొక్కఉపేందర్, సైదా నాయక్ సర్పంచులు మల్లెల స్వాతిఉపేందర్ వెంకటేష్ నాయక్, బాణోత్ నాగేశ్వరరావు,బొంగానాయక్, బదావత్ నరేష్, బాణోతు రవి, జర్పుల శ్రీను నాయక్, నీలకంఠం, కాంగ్రెస్ నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి,జొన్నలగడ్డ రవి కుమార్, జూకురి గోపాలరావు, మాదాసు ఉపేందర్, కంచర్ల జీవన్ రెడ్డి, చాట్ల పరుశురాం, బాణోతు రవి, కూసుమంచి మండల తహసీల్దార్ డి సైదులు మార్క్ఫెడ్ ,వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# జిల్లాకు అరుదైన గౌరవం



గిరిజన ప్రాంతాల్లో మెరుగైన వైద్యం...

జిల్లాలో ఉత్తమ వైద్య సేవలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు...

టీవీవీపీ ఆసుపత్రులకు అత్యధిక అవార్డులు

జిల్లా వైద్యసేవలపై రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి కితాబు...



**కొత్తగూడెం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన, సమయోచిత వైద్య సేవలు అందించడంలో చూపిన కృషికి గుర్తింపుగా అవార్డులు లభించాయి. జిల్లా డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు పరిధిలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు అత్యధిక అవార్డులు సాధించడం విశేషం. ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రకటించిన అవార్డుల్లో గిరిజన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం విశిష్ట స్థానం సంపాదించింది. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా మంగళవారం అవార్డుల ప్రదానం హైదరాబాద్లోని రవీంద్రభారతిలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యదర్శి క్రిస్టినా, కమిషనర్ ఫ్యామిలీ అండ్ హెల్త్ సంగీత, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్, ఆరోగ్య శాఖకు సంబంధించిన పలు విభాగాధిపతులు పాల్గొన్నారు.

**జిల్లాలో ఉత్తమ వైద్య సేవలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు...**

ఈ అవార్డులు అందుకున్న వారిలో సిహెచ్సీ పాల్వంచకు చెందిన డాక్టర్ శైలేష్ కుమార్ (కాస్ ఆర్థో), డాక్టర్ పి. రామ్ ప్రసాద్ (డీవైసీఎస్ అనస్తీషియా), ఏరియా హాస్పిటల్ భద్రాచలం నుంచిడాక్టర్ క్రపా విజయ్ (డీవైసీఎస్ పెడియాట్రిక్స్), నర్సింగ్ ఆఫీసర్ కృష్ణవేణి, ఏబిఏఎస్ సేవలలో ఎ. వెంకట రావు (98శాతం), ల్యాబ్ సేవల విభాగంలో భద్రాచలం మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ కృష్ణ ఉన్నారు. ఏరియా హాస్పిటల్ మణుగూరు నుంచి నర్సింగ్ ఆఫీసర్ మానస , సీఎంఎస్ ఇంచార్జ్ ఫార్మాసిస్ట్ గ్రేడ్–I ఏ. శారధ అవార్డులు అందుకున్నారు. అదనంగా భద్రాచలం, మణుగూరు, చర్ల వంటి గిరిజన ప్రాంతాల్లో ఉత్తమ సేవలు అందించినందుకు "బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇన్ ట్రైబల్ ఏరియా" విభాగంలో డీ సి హెచ్ ఎస్ డాక్టర్ జి రవి బాబు మూడు అవార్డులు ఆయా సూపరింటెండెంట్లు అయిన రామ కృష్ణ, గౌరీప్రసాద్, సాయి వర్ధన్ లతో కలిసి అందుకున్నారు. జిల్లా టీవీవీపీ ఆసుపత్రులు ఇప్పటికే పలు సందర్భాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు పొందగా, ఈ అవార్డులు గిరిజన ప్రజలకు అందిస్తున్న ఉత్తమ వైద్య సేవలకు మరో గొప్ప గుర్తింపుగా నిలిచాయి.

# మహిళల భద్రతే జిల్లా పోలీసుల లక్ష్యం



షీ టీమ్స్, ఏహెచ్టీయూ కార్యాలయాల్ని సందర్శించిన ఎస్పీ




**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

జిల్లా కేంద్రం సమీపంలోని చుంచుపల్లిలో ఉన్న షీ టీమ్స్, ఏహెచ్టీయూ కార్యాలయాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు. ముందుగా షీ టీం, ఏహెచ్టీయూ కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. మహిళలపై లైంగిక వేధింపులు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, బ్లాక్మెయిలింగ్, ఇతర ఇబ్బందులు ఎదుర్కొనే మహిళలు జిల్లా షీ టీమ్స్ ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. మహిళలలపై జరుగుతున్న నేరాలను అడ్డుకొని వారికి న్యాయం చేయడానికి వీలుగా ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన టీజీడబ్ల్యూఎస్డబ్ల్యూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేకమైన విభాగమే షీ టీమ్స్ అని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా షీ టీమ్స్ ఫోన్ నంబరు 8712682131 కి ఫోన్ చేసి తమ సమస్యలని తెలియజేసుకోవచ్చని అన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే నేరస్తుడిని షీ టీం కార్యాలయానికి పిలిచి వారికి కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పరిస్థితిని బట్టి నిందితుడిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. బాలికలకు, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్స్ ను సంప్రదించాలని తెలియజేసారు. జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో, రైల్వేస్టేషన్, బస్టాండ్లు, కళాశాలల వద్ద షీ టీమ్స్ సభ్యులు నిరంతరం సంచరిస్తూ ఆకతాయిల ఆగడాలను నిరోధిస్తూ మహిళలకు అండగా నిలవాలని సూచించారు. మానవ అక్రమ రవాణా చేసి వారి అవయవాలను విక్రయించడం,వారితో వెట్టి చాకిరీ చేయించడం,వ్యభిచారంలోకి లాగడం, బాల్య వివాహాలు చేయడం లాంటివి జరగకుండా ఏహెచ్టీయూ సిబ్బంది భాద్యతగా పనిచేయాలని సూచించారు.ఇటువంటి నేరాలు జరగకుండా ఉండడానికి నిరంతరం జిల్లా మొత్తం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.మఫ్టీ దుస్తులలో సంచరిస్తూ నేరాలు జరగడానికి అవకాశం ఉండే ప్రదేశాలలో ఏహెచ్టీయూ, షీ టీం సిబ్బంది నిరంతరం సంచరిస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణ్,షీ టీం ఏఎస్సై నాగయ్య,షీ టీం సభ్యులు మల్లికాంబ, రాంబాబులు పాల్గొన్నారు.



## ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ వైద్యంపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి

జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న జిల్లాలో ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉన్న వైద్య సేవలను అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పాల్వంచ వైద్య ఆరోగ్య శాఖ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడం అత్యంత కీలకమని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఈ నమ్మకాన్ని నిలబెట్టడం ప్రతి అధికారి, సిబ్బందిపై ఉన్న బాధ్యతగా తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 6 నుండి 11వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇతర జిల్లాలతో పోలిస్తే ఈ జిల్లాలో ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు ఉన్న నమ్మకం విశేషమని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు రాష్ట్ర స్థాయి అవార్డులను స్వీకరించేందుకు హైదరాబాద్లోని రవీంద్ర భారతికి వెళ్లినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయితో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో కూడా అవార్డులు సాధించాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి తుకారాం రాథోడ్ మాట్లాడుతూ... జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు మరియు ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 43 మంది ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు దారా ప్రసాద్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ప్రసాద్ నాయక్, డాక్టర్ స్పందన, డాక్టర్ తేజస్వి, వైద్య శాఖ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా లో అంబేద్కర్ జయంతి...

సమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్ఓ టు జిఎం

**రుద్రంపూర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**



సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలెంరాజు ఆదేశాల మేరకు, ఎస్ఓ టు జిఎం కోటి రెడ్డి ఆధ్వర్యంలో సింగరేణి కొత్తగూడెం ఏరియా యాజ మాన్యం ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల ఏర్పాట్లపై లైజన్ ఆఫీసర్, ఎస్సి,ఎస్టి సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు చర్యలు, అవసరమైన ఏర్పాట్లు, కార్యక్రమ నిర్వహణ విధానం, వేదిక ఏర్పాటు, అతిథుల ఆహ్వానం, పుష్పాంజలి కార్యక్రమం, సభా నిర్వహణ, పాల్గొనే అధికారుల బాధ్యతల కేటాయింపు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే కార్యక్రమాన్ని సమర్థవం తంగా, శ్రద్ధగా, గౌరవప్రదంగా నిర్వహించే విధంగా స్పష్టమైన మార్గదర్శ కాలు నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియాలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక బడ్జెట్ను కేటాయించి, సమగ్రంగా ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏజీఎం (సివిల్) సి.హెచ్. రామకృష్ణ, ఏరియా ఇంజనీర్ కె. సూర్యనారాయణ రాజు, ఏజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఎస్టి లైజన్ ఆఫీసర్ బి.రాందాస్ (ఎస్ఎంఎంసి), అజ్మీరా శ్రీనివాస్ ఎస్ఇ (ఈఅండ్ఎం), బానోత్ సాయి పవన్, సింగరేణి కాలరీస్ ఎస్సి / ఎస్టి అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆంథోటి నాగేశ్వరరావు, ఎస్సీ వైస్ ప్రెసిడెంట్ బొజ్జ వెంకటస్వామి, కొత్తగూడెం ఏరియా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మొబైల్ వాడకం..యమ డేంజర్.

**ఫోనుకు అడిక్ట్ అవుతున్న వైనం..**

**ఫోన్ చూస్తూ తింటూ..**

**ఆరోగ్యానికి క్షీణింప జేసుకుంటున్నా యువత.**

**ఏడు గంటలకు పైగా ఫోన్ అలవాటుతో ఈటింగ్ డిజార్డర్ లక్షణాలు.**

**ఊబకాయం..డయాబెటిస్ రోగాలకు కారణం.**

*ఏన్కూరు,ఏప్రిల్ 07, ప్రభాతవార్త :*

సెల్ ఫోన్ లేని జీవితాన్ని ఊహించడం కష్టంగా మారింది.ఉదయం లేచినమొ దలు..ప్రతి ఒక్కరు కూడా రాత్రి పడుకునే వరకు కచ్చితంగా మన దగ్గర ఉం డాల్సిందే..ఒక్క మాటలో చెప్పాలంటే జీవితంలో సెల్ ఫోన్ పార్టుగా మారి పోయింది.కాలం మారింది..మారుతున్న కాలానుగుణంగా టెక్నాలజీ కూడా పెరిగిపోతుంది.పిల్లల దగ్గర నుంచి మొదలుకొని..ముసలి వారి వరకు ప్రతి ఒక్కరూ స్మార్ట్ ఫోన్ వినియోగిస్తున్నారు.తెల్లవారుజాము నుంచే మొదలు కొ ని రాత్రి నిద్రపోయే వరకు స్మార్ట్ ఫోన్ లో ప్రపంచాన్ని చూసేస్తున్నారు.ప్రతి రో జు మొబైల్ ఫోన్ వాడడం..ఇప్పుడు సాధారణం..అయితే మొబైల్ అనే పదా నికి సరియైన అర్థం చాలామందికి తెలియదు.మొబైల్ అనేది కేవలం కమ్యూ నికేషన్ పరికరం మాత్రమే కాదు..ఇది జీవితంలో అనేక మార్పులకు కారణ మైంది.డిజిటల్ యుగములో మొబైల్ ఫోన్ లేకుండా..జీవితం ఊహించలేని స్థాయికి వెళ్లిపోయింది.ప్రస్తుతం ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరి జీవి తంలో స్మార్ట్ ఫోన్ తప్పనిసరిగా మారిపోయింది.పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం..వ్యసనానికి గురిచేస్తుంది.ఉద్యోగాలు..ఆన్ లైన్ క్లాసులు..సమాచారం..ఫేస్ బుక్..ఇన్స్టాగ్రామ్..సోషల్ మీడియా ప్రతి చిన్న విషయానికి మొబైల్ ఫోన్ వా డటం సర్వసాధారణమైనది.ఆహారం తీసుకునే సమయంలో మొబైల్ చేతి లో పెట్టుకొని తింటున్నారు.ప్రస్తుతం చిన్న పిల్లలు నుండి పెద్దల వరకు భోజ నం చేసేటప్పుడు మొబైల్ ఫోన్ చూడడం సాధారణ అలవాటుగా మారింది. అయితే ఈ అలవాటు ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని..పెను ముప్పు గా మారుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ముఖ్యంగా రోజుకు 7:00 గంటలకు పైగా ఫోన్ ఉపయోగించే టీనేజరలలో ఆహార అలవాట్లు మారి పో వడంతో పాటు..ఈటింగ్ డిజార్డర్ ఈడి లక్షణాలు పెరుగుతున్నాయని నిపు ణులు చెబుతున్నారు.కానీ చాలా మంది సోషల్ మీడియా రీల్స్..వీడియోలు చూస్తూ తింటున్నారు.ఈ అలవాటు వలన శరీరానికి అనేక ఆరోగ్య సమస్య లు రావచ్చని హెచ్చరిస్తున్నారు.చాలా మంది తింటూనే తమ పనులను చే యటం..రీల్స్ చూడడం వలన ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారు.మొ బైల్ లేదా..టీవీ చూస్తూ తినడం వలన మెదడు ఆహారంపై దృష్టి పెట్టక..ఆక లిని గుర్తించలేక అవసరానికి మించి ఎక్కువ తింటారు.ఇది ఊబ కాయానికి దెబ్బతీస్తుంది.ఈ అలవాటు వలన ఆహారాన్ని సరిగా నమలకుండా మింగ డం..జీర్ణక్రియ మందగించడం..వంటి సమస్యలు వస్తున్నాయి.మొబైల్ చూ స్తూ తినడం వలన అజీర్ణము..కడుపు ఉబ్బరం వంటి తీవ్రమైన జీర్ణ సమస్య లు వస్తాయి.ఇది పరిమితికి మించి తినడం..బరువు పెరగడం..ఆహారాన్ని స రిగా నమలక పోవడం వలన పోషకాల లోపానికి దారితీస్తుంది.ఎక్కువగా తి నడం..బరువు పెరగడం వలన చక్కెర స్థాయి పెరిగే ప్రమాదం..ఉందని నిపు ణులు హెచ్చరిస్తున్నారు.ఇది డయాబెటిస్ వచ్చే అవకాశాన్ని పెంచుతుంది. ఇటీవల లండన్ లోని కింగ్స్ కాలేజీ నిర్వహించిన అధ్యాయనంలో స్మార్ట్ ఫో న్ అధికంగా వినియోగంతో టీనేజర్లలో ఆహారం దెబ్బతీసేలా కొత్త ఆలోచన లు రేకెత్తిస్తుందని స్పష్టం చేసింది..సోషల్ మీడియాలో బాడీ ఫిట్ నెస్ వీడి యోలు చూసి అదే విధంగా మారాలని ఉద్దేశంతో డైటింగ్ పేరుతో తిండి మా నేసి ఆరోగ్య సమస్యలను తెచ్చుకుంటున్నారని చెబుతున్నారు. సమయానికి భోజనం చేయకపోవడం.. అధికంగా ఫోన్ వినియోగం వలన పిల్లల సమయానికి భోజనం చేయకపోవ డం..రాత్రులు ఎక్కువసేపు మేలుకొని ఉండడం..శారీరక చలనం తగ్గుతుంద ని చెబుతున్నారు.ఇవన్నీ కలిసి ఆరోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయి.త ల్లిదండ్రులు పిల్లల ఫోన్ వినియోగాన్ని నియంత్రించడం చాలా అవసరమని మానసిక నిపుణులు సూచిస్తున్నారు.రోజుకు కొంత సమయం మాత్రమే ఫో న్ ఉపయోగించేలా చూడాలి.అలాగే క్రీడలు..పుస్తకాలు..వేరే అంశాలపై పిల్ల లకు ఆసక్తి కలిగించేలా చూడాలని చెబుతున్నారు.భోజనం చేసేటప్పుడుమొ బైల్ ఫోను లేదా..టీవీ చూడకపోవడం మంచిదని..ఆహారం మీద దృష్టి పెట్టి నెమ్మదిగా తినాలని సూచిస్తున్నారు.ఆహారాన్ని బాగా నమలాలని..భోజనం చేసిన వెంటనే ఎక్కువగా నీరు తాగకుండా..కొంత సమయం తరువాత తా గాలని..ఆరోగ్యంగా ఉండాలంటే చిన్న చిన్న అలవాట్లలో మార్పులు చేయ డం చాలా అవసరం.భోజనం చేసే సమయంలో మొబైల్ కు దూరంగా ఉం డేందుకు ప్రయత్నం చేయాలని సూచిస్తున్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

**లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత**

**36 మందికి 8 లక్షలకు పైగా చెక్కుల పంపిణీ**

**ఖమ్మం ఎంపీ**

*కారేపల్లి ఏప్రిల్ 7 ప్రభాతవార్త*

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఏజెండాని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి అన్నారు. సింగరేణి మండలానికి చెందిన 36 మంది లబ్ధిదారులకు 8, లక్షల 85 వేల 500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఎంపీ అందజేశారు. మండలానికి చెందిన పలువురు సర్పంచులు తమ పంచాయతీల్లో పని అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూసింగరేణి మండల ప్రజలకు ఏ సమస్య వచ్చిన అందుబాటులో ఉంటానని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అంతర్ రహదారులకు మరిన్ని నిధులు కేటాయించేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి దరిచేరేల చూడాల్సిన బాధ్యత నాయకుల దేనన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు.అజ్మీరా నరేష్.సర్పంచ్ లు అజ్మీరా ఉమా నరేష్.వడ్డే సులోచన రంగారావు. మోతీ వీరస్వామి.ధారావత్ వెంకటేశ్వర్లు. గుగులోతు కృష్ణవేణి వీరబాబు.దండు ప్రవీణ్.ఉండాం రాఘవులు.దరావత్ హేమ. గుగులోతు వర లక్ష్మీ మ.కొమ్ము భద్రం.బానోత్ రూపాల.పొడుగు పెంటయ్య.వార్డ్ మెంబర్ ఆదెర్ల అంజయ్య. మండల అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్.పాటి నర్సయ్య నాయకులు తొగర శ్రీను. జర్పుల ధోనీ నాయక్.ఈసం లక్ష్మీ మ నర్సు.హర్ష నాయక్ నాయక్.నరేష్. బద్దె నాయక్.రవీందర్ రెడ్డి. రెడ్డబోయిన జగ్గయ్య.గుంపిడి నాగేశ్వరావు.తది తరులు పాల్గొన్నారు



## బ్లాక్‌లో అమ్ముతున్న సిలెండర్ల పట్టివేత

*గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త*

డొమెస్టిక్ గ్యాస్ సిలండర్లను కస్టమర్లకు కాకుండా బయట బ్లాక్‌లో అమ్ముతుండడంతో దాడి చేసి పట్టుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ వసంత్‌కుమార్ తెలిపారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని గ్యాస్



ఏజెన్సీకి చెందిన డెలివరి బాయ్ మంగళవారం తమ ట్రాలీలో తరలిస్తున్న గ్యాస్ సిలెండర్ల నుండి 5 గ్యాస్ సిలెండర్లను గూడూరులోని నెక్కొండ రోడ్డులో ఉన్న బతుకమ్మఘాట్ వద్ద కస్టమర్స్‌కు కాకుండా వేరే వారికి బ్లాక్‌లో విక్రయిస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న గ్యాస్ సిలెండర్లను మహబూబాబాద్ సివిల్ సప్లయ్ డిటికి అప్పగించడం జరిగిందని, ఆ తర్వాత విచారణలో భాగంగా టాస్క్‌ఫోర్స్ ఓఎస్‌డి ప్రభాకర్, లక్ష్మారెడ్డి, డిటి సత్యనారాయణ, గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి గ్యాస్ సిలెండర్లను తగు భద్రత నిమిత్తం కేసముద్రం గ్యాస్ ఏజెన్సీ వారి వద్ద భద్రపరచినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ నుండి తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు సిలెండర్లను అక్కడే భద్రపరచనున్నట్లు సిఐ తెలిపారు.

## నియోజకవర్గం డిమాండ్‌తో డిఎస్ఎఫ్ఐ ప్రదర్శన

*గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త*

పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో గూడూరును అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని డిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిమాండ్ చేసారు. ఈమేరకు పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో సంఘం జెండాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల




ఇంచార్జి బానోతు రవీందర్ మాట్లాడుతూ గతంలో సమితి, తాలూకా కేంద్రంగా కొనసాగిన గూడూరును నియోజకవర్గంగా ఏర్పాటు చేయడానికి అన్ని అర్హతలు, అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం పలు ప్రభుత్వ శాఖలకు గూడూరు డివిజన్ కేంద్రంగా కూడా కొనసాగుతున్నదన్నారు. త్వరలో చేపట్టనున్న పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గూడూరుకు ప్రాధాన్యతనిచ్చి అసెంబ్లీ నియోజకవర్గం చేయాలని డిమాండ్ చేసారు. నియోజకవర్గాన్ని సాధించుకునే వరకు విద్యార్థి ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుమన్, శ్రీకాంత్, అంజన్న, వాసు, బాలాజి, వెంకటేష్, వీరన్న, చరణ్, మోహన్, ఈశ్వర్ పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

*గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త*

గూడూరుకు చెందిన వరికప్పల దేవేందర్‌కు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.1.75 లక్షల చెక్కును సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్ మంగళవారం అందజేసారు. స్థానిక గ్రామపంచాయతి ప్రాంగణంలో నిర్వహించిన చెక్కు పంపిణీ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి, మైనారిటీసెల్ జిల్లా కార్యదర్శి ఎండి రసూల్, పొన్నం వెంకన్న, షాజహాన్, వార్డు సభ్యులు ఇనుముల యాకాంబ్రం, పత్తెం వెంకన్న, దారావత్ కిషన్, నక్క సతీష్, వాంకుడోతు జ్యోతి, భద్రమ్మ, మౌనిక పాల్గొన్నారు.



## యాజమాన్యం ప్రణాళిక లోపంతోనే మణుగూరు ఏరియాకు నష్టం

**- మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై.రాంగోపాల్**




**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 07:**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో యాజమాన్యం ప్రణాళిక లోపం వల్ల సింగరేణికే గుండె కాయ లాంటి మణుగూరు ఏరియాకు నష్టం వచ్చిందని, గత 40 ఏళ్ల నుండి సాధిస్తున్న ఉత్పత్తి లక్ష్యాలను నేడు సాధించలేకపోయిందని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై.రాంగోపాల్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ లోని ఏ ఐటీయూసీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఏరియాలోని పీకే ఓసి 2 మైన్ లో సైట్ ఆఫీస్ తరలింపు పై ఉన్న శ్రద్ధ ఉత్పత్తికి రవాణాకి ఎంతో కీలకమైన కన్వేయర్ బెల్టు పై పెట్టకపోవడం వల సంస్థకు వందలాది కోట్ల రూపాయల నష్టం వాటిల్లు తుందని అన్నారు.సైట్ ఆఫీస్ తరలింపు నాలుగు సంవత్సరాల క్రితమే ప్రారంభించినప్పుడు కన్వేయర్ బెల్ట్ ను కూడా ప్రారంభించినట్లయితే సంస్థకు వందల కో అధిక వ్యయం బాధ తప్పేదని అన్నారు. కొత్త సైట్ ఆఫీస్ వద్ద కన్వేయర్ పూర్తి అయినట్లయితే 4 డంపర్లతో రవాణా సరిపోయి ఉండేదని,ఇప్పుడు పీకే ఓసీ 2 నుండికె సిహెచ్ పి కి రవాణాకు 4 డంపర్లకు బదులుగా 10 నుండి 12 వరకు వినియోగిస్తున్నారు, ప్రైవేట్ లారీలను టెండర్లకు పిలుస్తున్నారు. ఈ అధికవ్యయం అంతా ప్రణాళిక లోపం, తప్పుడు విధానాల వలన కంపెనీకి ఆర్థికంగా అధిక వ్యయం తడిసి మోపెడు అవుతుందని అన్నారు. ఉత్పత్తి వెనుకబాటుకు కార్మికులు కారణం అని పై అధికారులకు తప్పుడు సమాచారం చేరవేస్తూ వీరి వైఫల్యాలను కప్పి పెట్టుకుంటున్నారని అన్నారు.కొత్త సైట్ఆఫీస్ పీకే ఓసీ 2 వద్ద నుండి బేస్ వర్క్ షాప్ వెళ్ళుట కు రెండు బ్రిడ్జ్ ల ను నిర్మించారని వాటి గుండా ఒక్క చుక్క నీరు ప్రవహించక ముందే వాటిని భూస్థాపితం చేసి మూసేసారని వీటి నిర్మాణం, వ్యయం అంతా వృధా అయింది అని అన్నారు, ఈ నష్టానికి, ఖర్చుకి ఎవరు బాధ్యత వహిస్తారు అని అన్నారు ఇప్పుడు కోల్ డిస్పాచ్ కి వందల కోట్ల రూపాయలతో టెండర్లను పిలుస్తున్నారు దీనికి అంతటికి కారణం మేనేజ్మెంట్ కాదా, కార్మికులు కష్టపడి పనిచేస్తున్నారని వారి శ్రమ కూడా వృధా అవుతుందని అన్నారు.మణుగూరు పీకే ఓసీ 2 గని లో యాజమాన్యం ప్రణాళిక లోపం వల్ల కోల్ బెంచ్ లన్నీ నీళ్లతో నిండి ఉన్నాయని వీటిని ఎప్పటికప్పుడు డి వాటరింగ్ చేయాలని అలా చేయకపోవడం వలన కూడా బొగ్గు వెలికితీతకు అంతరాయం కలుగుతుందని అన్నారు.గత 5 సంవత్సరాలనుండి ఇదే విధంగా డి వాటరింగ్ చేయక పోవడం వలన కోల్ బెంచ్ లన్ని నీటితో నిండి పోయి ఉన్నాయాని విషయాన్ని గుర్తింపు కార్మిక సంఘంగా మేనేజ్మెంట్ కి గత సంవత్సరంలోనే తెలియజేయడం జరిగిందని అయినా చర్యలు శూన్యం అని అన్నారు.ఇప్పుడు కోలబెంచ్ ల కొరకు ప్రొడక్షన్ కొరకు పరుగులు తీస్తే ఏమీ లాభం అన్ని అన్నారు.కొత్త సైట్ ఆఫీస్ షిఫ్టింగ్ లో భాగంగా బేస్ వర్క్ షాప్( 100 టన్స్ )రెండు సంవత్సరాలనుండి షిఫ్టింగ్ కాకుండా పాత ప్రదేశంలోనే ఉందని ఇది ప్రణాళిక లోపం కాదా వర్షాకాలంలో కార్మికులు నా నా ఇబ్బంది పడుతున్నారని ఇది మేనేజ్మెంట్ వైఫల్యం కాదా అని అన్నారు.కంపెనీ కోసం కష్టపడి పనిచేసే కార్మికుడు పొరపాటుగా ఏదైనా తప్పిదం చేస్తే నష్టం అంటూ చర్యలు తీసుకునే అధికారులుకంపెనీకి వందలాది కోట్ల రూపాయల నష్టానికి బాధ్యులు కారా అని అన్నారు.సింగరేణిలో కొందరు అధికారులు ఇష్టా రీతిన వ్యవహరిస్తూ బాధ్యతగల కార్మిక సంఘాలు ఇచ్చిన సూచనలను పక్కకు పెట్టి స్వలాభం కోసం కార్మికులను ఇబ్బంది పెడుతూ సంస్థకు వందల కోట్ల రూపాయల నష్టాన్ని తెచ్చి పెడుతున్నారని అన్నారు.సింగరేణికే గుండెకాయలాంటి మణుగూరు పీకే ఓసీ 2 లో ఉత్పత్తి లక్ష్యాలను సాధించకపోవడం సంస్థకు ఆర్థిక భారాన్ని మోపడం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ గా ఖండిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ మల్లెల వెంకట రామ నరసయ్య, ఆఫీస్ బేరర్స్ ఆధర్ల సురేందర్, ఆవుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ఇసుకను పట్టా భూముల్లో అక్రమంగా డంప్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలి

**- మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు**



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 07:**
మణుగూరు మండలంలోఅక్రమంగా పట్టా భూముల్లో ఇసుక ను డంప్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలని మండల బీఆ ర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన మణుగూరు మండలంలో రైతులతో కలిసి పట్టా భూముల్లో డంప్ ఇసుక ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కమలాపురం పేరు పై నడుస్తున్నటువంటి ఇసుక ర్యాంపు లో గోదావరి నుండి తీస్తున్నటువంటి ఇసుకను డంపింగ్ చేయడం కొరకు అన్నారం రెవెన్యూ గ్రామంలో గోదావరి నది ఆనుకొని ఉన్నటువంటి పట్టా భూముల్లో ఇసుకను పోయటం కోసం రైతులను మభ్యపెట్టి రూ.40 వేల రూపాయలు కౌలుగా ఇస్తామని చెప్పి ఆ భూముల్లో గుట్టలు గుట్టలుగా ఇసుక కుప్పలు పోస్తున్నారని అన్నారు. ఇసుక రీచ్ గుత్తేదారు ఇష్టం వచ్చిన దగ్గర మట్టి తవ్వి గోదావరిలో రహదారులు నిర్మిస్తున్నారని అన్నారు.ఈ భూములు ఇచ్చినటువంటి రైతులు కౌ లు గురించి మాట్లాడితే గుత్తేదారు సమాధానం చెప్పకపోగా నోరు ఏసుకొని మీద పడతా ఉన్నాడని అన్నారు. ఏదైతే అమాయకులైన రైతులను మోసం చేసి వారి యొక్క భూములను తక్కువ ధరకు తీసుకొని మరల వ్యవసాయానికి పనికి రాకుండా భూమిని తయారు చేసే గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన మాల మహానాడు నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 07:** మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు మండల మాల మహానాడు నాయకులు కలిశారు. ఈ నెల 14న మణుగూరు పట్టణం లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు నిర్వహించడం జరుగుతుందని ఈ వేడుకలకు హాజరు కావాలని కోరుతూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మణుగూరు మండల అధ్యక్షులు వేర్పుల నరేష్, ప్రధాన కార్యదర్శి బూర్గుల సతీష్, అధ్యక్షులు మద్దెల భద్రయ్య, అంబేద్కర్ సేవాసమితి అధ్యక్షులు ఎం శ్రీనువాసరావు, మాల మహానాడు నాయకులు వేర్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరులో క్యాన్సర్‌పై అవగాహన

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 07:**




లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు, లయన్స్ క్లబ్ మణుగూరు మగువ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు మండలం లోని బొంబాయి కాలనీ ఎక్స్ లెంట్ స్కూల్ యాజమాన్యం జానీ మియా ఖాన్,భాను మేడం ల సహకారంతో చైల్డ్ హుడ్ క్యాన్సర్ పై అవగాహన కరపత్రాలను విద్యార్థులకు, టీచర్లకు అందజేశార. అనంతరం క్యాన్సర్ ఏ విధంగా వస్తుంది క్యాన్సర్ లక్షణాలు ఎలా ఉంటాయి, ముందస్తుగా గుర్తించడం ఎలా అన్న అంశాలపై ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ జి. బాలకృష్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మణుగూరు ప్రెసిడెంట్ లయన్ షేక్ మీరా హుస్సేన్, లయన్స్ క్లబ్ మణుగూరు మగువ ప్రెసిడెంట్ వన్నం నాగదేవి, లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు విజన్ ప్రెసిడెంట్ సురేష్ , జోన్ చైర్ పర్సన్ ముత్తంశెట్టి నాగేశ్వరరావు, లయన్స్ క్లబ్ అఫ్ మణుగూరు సెక్రెటరీ ఎం. శ్రీనివాసరావు, మగువా సెక్రెటరీ లక్ష్మి ్మ, విజన్ సెక్రెటరీ పి.క్రిష్ణ, ట్రెజరర్ వి. కిరణ్,మగువ క్లబ్ సభ్యులు, స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం సొసైటీ ద్వారా మార్క్ ఫెడ్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

- జిల్లా కలెక్టర్ కు అనుదీప్ దురిశెట్టికి వినతి పత్రం అందజేసిన సిపిఎం బృందం



**బోనకల్, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం బోనకల్ మండలం గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన పార్టీ శాఖ కార్యదర్శి తమ్మారపు లక్ష్ మణ్ రావు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రం సమస్యపై గత అనేక సంవత్సరాలుగా లక్ష్మీపురం సహకార సంఘం పరిధిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులకు ఉపయోగకరంగా ఉన్న పరిస్థితిని కలెక్టర్ వివరిస్తూ, జిల్లాలో అత్యధికంగా మొక్కజొన్న పండించే ప్రాంతాలలో లక్ష్మీపురం సహకార సంఘం పరిధిలోని రైతులు ఎకరాకు సుమారుగా 45 క్వింటాళ్ళకు పైన పండిస్తున్నారని అందుకుగాను వెంటనే లక్ష్మీపురం సొసైటీలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసిన ప్రాధాన్యతను వివరించడం జరిగినది. కలెక్టర్ స్పందించి మండలంలో గ్రామాలను ఇంతకుముందు పరిశీలించటం, వలన అక్కడ రైతులు మొక్కజొన్నలు బాగా పండిస్తారు అని తెలుసుకున్నాను నేను చూసాను అని కలెక్టర్ సమాధానం ఇచ్చారు. అందుకు వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగినది.ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం బోనకల్ మండల పార్టీ కార్యదర్శి కిలారు సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు,మాజీ ఎంపీపీలు కొమ్ము శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత, తుళ్లూరు రమేష్,మాజీ ఎంపీటీసీ కిలారు వెంకటేశ్వరరావు, జొన్నలగడ్డ సునీత, లక్ష్మీపురం మాజీ ఉప సర్పంచ్ గుడ్డురి ఉమా, నల్లమోతు వాణి ,రైతులు కోసూరి శ్రీనివాసరావు ,పెంట్యాల రాధా , నల్లమోతు నాగేశ్వరరావు, పుచ్చకాయల బ్రహ్మంగ, పసుపులేటి నరేష్, పుచ్చకాయల తిరుపతయ్య, పసుపులేటి నాగేశ్వరరావు, సాదం శ్రీనివాసరావు, కురిసెట్టి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడు మాజీ సర్పంచ్ కోట నాగభూషణం మృతి

- రాయపట్నం గ్రామంలో విషాదం



**మధిర ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**
రాయపట్నం గ్రామ విశ్రాంత ఉపాధ్యాయులు మాజీ సర్పంచ్ .కోటనాగభూషణం(85) మంగళవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు. ఆయన కొంతకాలం క్రితం అనారోగ్యంకు గురై స్వస్థత పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. మంగళవారం మధ్యాహ్నం అస్వస్థతకు గురి కావడంతో ఆయనను మధిర లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో ఆయన తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ సామాజిక వర్గ అభ్యున్నతి గ్రామ అభివృద్ధి ఆశయ లక్ష్యంగా గ్రామ సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొంది గ్రామ అభివృద్ధికి కృషి చేశారు. గ్రామంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి దళిత సామాజిక వర్గంలో మహానేతల స్ఫూర్తిని చాటుతూ యువతలో ఐక్యతకు కృషి చేశారు. కొంతకాలం గా రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ రాయపట్నం గ్రామంలో గ్రామ సమస్యల పరిష్కారంలో రాజకీయాలకతీతంగా పెద్ద తరహా పాత్రను కొనసాగించారు. ఉన్నత విద్యావంతునిగా అన్ని వర్గాల ప్రజలతో తొలి నుండి ఆత్మీయత అభిమానులను కొనసాగిస్తూ వచ్చిన ఆయన అనారోగ్యం తో బాధపడుతున్న క్రమంలో ఈయన శిష్యులుగా వివిధ హోదాల్లో ఉన్న అనేకమంది దేశ విదేశాల నుండి వచ్చి ఆయనను పరామర్శించి వెళ్లిన పరిస్థితి ఆయన వ్యక్తిత్వానికి నచ్చుతునక. తన వారన్న ప్రతి ఒక్కరిని పలకరిస్తూ యోగక్షేమాలను తెలుసుకోవడం తుది వరకు ఆయన కొనసాగించడం మరో అంశం. ఆయన మృతి చెందాడు అన్న వార్త రాయపట్నం గ్రామంలో విషాదాన్ని నింపింది. దివంగత కోట నాగభూషణం గారికి భార్య నలుగురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. ఈయన మృతి పట్ల నలుగురు ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకులు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు గొప్ప వరం

**- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీలో కాంగ్రెస్‌నాయకులు**



**బోనకల్, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మంగళవారం ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదల వైద్యానికి ఎంతగానో సహాయపడుతుందన్నారు. దీన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉసికల సురేష్, గొడుగు క్రిష్ణ, పిట్టల నాగేశ్వరరావు, డేగల వేలాద్రి, ఉసికల రమేశ్, పంది రామారావు, ఆళ్ల మురళి, గొర్రె ముచ్చు ఆనందరావు, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు కంచేటి వెంకటేశ్వర్లు, పులగం హనుమంతరావు, పిట్టల సురేష్, పిట్టల నరేష్, ఉసికల జేవి రత్నం, కొరివి సురేష్, చిన్నబోయిన అప్పారావు, పులగం వెంకటకృష్ణ, పంది లక్ష్మణ్, పంది వీరబాబు, పిట్టల నవీన్, గండమాల రమేష్, కుక్కలా అనిల్, వేల్పుల శ్రీను, యండ్రాతి నరసింహారావు, బండి కొరివిర్, గంగాధరి వెంకన్న, మోదుగు జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం

**- రైతాంగ సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి**

**- రైతు సంఘం నేతలు నున్నా నాగేశ్వరరావు, బొంతు రాంబాబు**

**- కలెక్టరేట్ ఎదుట తెలంగాణ రైతు సంఘం ధర్నా**



ఖమ్మం ఏప్రిల్ 7, ప్రభాతవార్త:




మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఎకరాకు 26 క్వింటాళ్ల నిబంధన ఎత్తివేయాలి, ఏప్రిల్ చివరి వరకు సాగర్ జలాలు విడుదల, భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ఎదుట రైతులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. రైతుల సమస్యలు పరిష్కారం చేయాల్సిన బాధ్యత ముగ్గురు మంత్రులకు ఉందని, రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని రైతు సంఘం నేతలు నున్నా నాగేశ్వరరావు, బొంతు రాంబాబు లు దుయ్యబట్టారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా రైతుల సమస్యలు పరిష్కారం చేయటంలో పూర్తిగా వైఫల్యం చెందడమే కాకుండా నిత్యం వివాదాలకు రాజ్యం పోస్తున్నారని విమర్శించారు. రైతులకు కనీసం యూరియా కూడా దొరకని పరిస్థితి వచ్చిందంటే ఈ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు చేయడంలో మొక్కజొన్న సేకరించడంలో సంబంధిత అధికార యంత్రాంగం విఫలం చెందారని మండిపడ్డారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని సాగునీరు లేక ఇటు రైతులు తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మంత్రులు మాత్రం జేబులో నింపుకునే పనిలో ఉన్నారని విమర్శించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ జిల్లాకు చెందిన మంత్రి గా రైతులకు ఏం మేలు చేశారని విమర్శించారు. ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని మాటలు చెప్పడం తప్ప ఈ జిల్లా మంత్రి ఈ జిల్లా ప్రజలకు ఏం చేశారని నిలదీశారు. ఆర్థిక మంత్రిగా ఉన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జిల్లా ప్రజల రైతుల కష్టసుఖాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా రైతులు పడుతున్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డిసిహెచ్ఎస్, డాక్టర్లకు పురస్కారాలు

ఖమ్మం వైద్య విభాగం, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త):



జిల్లా ఆస్పత్రుల వైద్య సేవ సమన్వయ అధికారి డాక్టర్ రాజశేఖర్ గౌడ్, పెనుబల్లి, కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ కు వైద్య సేవలో పురస్కారాలు లభించాయి. మంగళవారం హైదరాబాద్ రవీంద్ర భారతి లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నరసింహ చేతులమీదుగా జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రాజశేఖర్ గౌడ్, పెనుబల్లి హెల్త్ సెంటర్ కమ్యూనిటీ డాక్టర్ కిరణ్ కుమార్, కల్లూరు కమిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ రామ్ చరణ్, డాక్టర్ బి శివకృష్ణ కు ఈ పురస్కారాలు అందచేశారు.

# కల్లూరులో నాయకుల సంబరాలు

కల్లూరు, ఏప్రిల్ 07, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కల్లూరులో కాంగ్రెస్ మండల నాయకులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, కల్లూరు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి, వేంసూరు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె ప్రసాద్, ఎలమారెడ్డి వెంకట్రామిరెడ్డి, గోష్ వెంకటకృష్ణ, విజయ దాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజధానిలో వైసీపీ దాడిని ఖండిస్తున్నాము

**- టిడిపి నగర కమిటీ ఖమ్మం**

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 7(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో వ్ వైఎస్ ఆర్ నాయకులు ఏబీఎన్ ఆఫీసుపై దాడి చేయటం హేయమైన చర్య అని తెలుగుదేశం పార్టీ ఖమ్మం హడాహాక్ కమిటీ సభ్యులు వడ్డె. విజయ్ ఒక ప్రకటన లో తీవ్రంగా ఖండించారు. నిజాలను నిర్భయంగా రాసే న్యూస్ పేపర్ల పై జర్నలిస్ట్ లపై వైసీపీ రౌడీమూకలు దాడి చేయటం సబబు కాదని గతంలో ఈ నాడు సంస్థ లపై కూడ దాడి చేసారని ఇలాంటి చర్యలు వైసీపీ అల్లరి మూకలు మాను కోవాలని లేదంటే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. దాడి చేసిన వారిని అరెస్ట్ చేసి శిక్షి ంచాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేసారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కావద్దని తెలుగుదేశం పార్టీ ఎప్పుడు నిజాలు నిబ్బరంగా తెలియజేసే జర్నలిస్టులకు అండగా ఉంటుందని తెలియజేశారు.

# అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార కమిటీ జిల్లా అధ్యక్షునిగా కాటేపల్లి రజనికాంత్

**- హర్షం వ్యక్తం చేసిన కల్లూరు మండల ప్రజలు...**

**- ఆపదంటే ఆదుకునే మహానీయుడికి అరుదైన పదవి**

కల్లూరు, ఏప్రిల్ 07, ప్రభాతవార్త :

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార కమిటీ జిల్లా అధ్యక్షునిగా కల్లూరు మండల యువ నాయకులు కాటేపల్లి రజినికాంత్ ఎన్నికయ్యారు. మంగళవారం ఖమ్మంలో జరిగిన జాతీయ, రాష్ట్రీయ స్థాయి నాయకుల అత్యవసర సమావేశం, కేంద్ర, రాష్ట్రీయ నాయకుల ఆదేశాలతో గోపాలపురంలో ఎన్నికలు నిర్వహించారు. కల్లూరు మండల యువ నాయకులు కాటేపల్లి రజినికాంత్ ఎన్నో సేవా కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వాములకు సహాయ సహకారాలు అందించిన మహనీయుడు కాటేపల్లి రజనీకాంత్ కు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారిగా రాష్ట్ర పి ఆర్ ఓ జనగామ, తిరుపతి పరిశీలకులు గా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుండాగాని ఉప్పలయ్య వ్యవహరించారు. ఈ ఎన్నికలకు రాష్ట్ర అధ్యక్షులు టి వి పుల్లంరాజు , జోనల్ సెక్రటరీ ఇస్లావత్ నగేష్ లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని నాయకులు, అయ్యప్ప స్వామి భక్త బృందం పాల్గొని జిల్లా కమిటీ పాలకమండలిని ఏకగ్రీవంగా ఎన్నుకుంటాం జరిగింది. అలాగే లంకా అప్పలనాయుడు ఉపాధ్యక్షులుగా, కార్యదర్శిగా చిర్రా రవి, ఆళ్ల వెంకటేశ్వరరావు కోశాధికారి గా మరో 11 మంది సభ్యులను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాటేపల్లి రజనీకాంత్ మాట్లాడుతూ నాకు పెద్ద బాధ్యత అప్పగించిన, కేంద్ర రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి అయ్యప్ప స్వామి దయవల్ల నాకు ఈ పదవి లభించినది నేను తూచా తప్పకుండా అందరికీ నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ కార్యక్రమానికి వచ్చిన నాయకులకు కమిటీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

